ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
పల్నాడు జిల్లా వార్తలు
5
శనివారం 24 ఆగస్టు 2024


మాచవరం మండలం పిల్లుట్ల ఉపాధి హామీ గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తదితరులు

పల్లెలకు.. పూర్వ వైభవం



- పంచాయతీల్లో కోలాహలంగా గ్రామసభలు
- గ్రామాల్లో సమస్యల పరిష్కారం దిశగా సభలు
- మౌలిక వసతుల కల్పనపై అభిప్రాయాల సేకరణ
- గాడి తప్పిన పాలనను చక్కదిద్దుతామన్న మంత్రులు, ఎమ్మెల్యేలు
- పల్లె ప్రజల ఇక్కట్లను తీర్చడమే గ్రామసభల లక్ష్యమన్న అధికారులు


రేపల్లె: ధూళిపూడిలో గ్రామసభలో మాట్లాడుతున్న రెవెన్యూ, స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్


కొల్లిపర: వల్లభాపురం గ్రామ సభలో మాట్లాడుతున్న మంత్రి నాదెండ్ల మనోహర్


బాపట్ల: మక్కెనవారిపాలెం గ్రామసభలో వచ్చిన వినతులను పరిశీలిస్తున్న మంత్రి గొట్టిపాటి

నరసరావుపేట, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులేస్తోంది. ఈ క్రమంలో తొలిగా పంచాయతీలకు ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయగా.. శుక్రవారం గ్రామసభలను అట్టహాసంగా నిర్వహించింది. స్వర్ణ గ్రామ పంచాయతీ, పల్లె - పల్లెకు ప్రగతి శోభ పేరుతో ఉపాధి హామీ పథకాన్ని అమలు చేసేందుకు నిర్వహించిన గ్రామసభలు విజయవంతమయ్యాయి. పంచాయతీలను వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసి పల్లె ప్రగతిని పాతరేయగా కూటమి ప్రభుత్వం వాటి అభివృద్ధి కోసం నడుంకట్టింది. పంచాయతీలను తిరిగి గాడిన పెట్టడంతో పాటు గ్రామాల్లో పూర్తి స్థాయిలో మౌలిక వసతులు కల్పించి స్వర్ణ గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం గ్రామసభలను నిర్వహించింది. ప్రజా భాగస్వామ్యంతో వారి అభీష్టం మేరకు సమస్యలు, అవసరాలపై చర్చించడానికి ఈ గ్రామసభలు వేదికలుగా మారాయి. ఐదేళ్లలో గ్రామాల్లో జరిగిన విధ్వంసాన్ని రూపుమాపి తిరిగి పూర్వ వైభవాన్ని నెలకొల్పడానికి, సమస్యల పరిష్కారం దిశగా గ్రామసభల సాక్షిగా తొలి అడుగుపడింది. వికసిత్ ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా స్వర్ణ పంచాయతీల రూపకల్పనకు శ్రీకారం చుట్టింది. శుక్రవారం జిల్లా వ్యాప్తంగా జరిగిన గ్రామసభలు ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగాయి. ఆయా సభల్లో ప్రజలతో పాటు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో పాటు వివిధ స్థాయిల్లోని ప్రజాప్రతినిధులతో పాటు అధికారులు కూడా పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. దీంతో ఆయా సభలకు పల్లె వాసుల నుంచి విశేష స్పందన లభించింది. గ్రామల్లో చేపట్టాల్సిన పనులను తెలియజేసేందుకు ప్రజలు పోటీ పడ్డారు. ప్రజాప్రతినిధులు, అధికారులు గ్రామ సభల్లో ప్రజల నుంచి ప్రతిపాదనలు స్వీకరించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రగతి పనులు చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందించారు. గతంలో అధిక పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించేవారు కాదు. చేపట్టినా మొక్కుబడిగానే సాగేవి. అందులో ప్రజల పాత్ర శూన్యంగా ఉండేది. రాజకీయ నాయకులు వారి ఇష్టానుసారంగా వ్యవహరించే వారు. పల్లె ప్రజల ఆకాంక్షలను తెలుసుకునేవారు కాదు. ఈ సారి జిల్లా వ్యాప్తంగా జరిగిన గ్రామసభల తీరే వేరు. ప్రజలతో ప్రజాప్రతినిధులు, అధికారులు మమేకమయ్యే విధానాన్ని కూటమి ప్రభుత్వం గ్రామసభల ద్వారా అమలు చేసి చూసింది. గ్రామాల్లో సమస్యలతో పాటు అవసరమైన మౌలిక వసతుల గురించి స్వయంగా ప్రజలు ప్రజాప్రతినిధులు, అధికారులకు తెలియజేశారు. వ్యక్తిగత సౌకర్యాలు, పంచాయతీల అవసరాలు, అంతర్గత రహదారులు, మురుగు కాల్వల నిర్మాణం, నీటి సంరక్షణ చర్యలు ఉద్యాన, పట్టు పరిశ్రమ, పశువుల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన అనే అంశాలపై ప్రజలతో చర్చించారు. వీటి అమలుకు ప్రజల అభిప్రాయాలను స్వీకరించారు. పల్లెకు, పొలాలకు అవసరమైన పనులకు గ్రామసభల్లో గ్రామీణులు చర్చించి ఆమోదం తెలిపారు. వ్యవసాయ పనులను ఉపాధి హామీ పనులకు అనుసందానం చేసే ప్రక్రియలో భాగంగా తొలి అడుగు గ్రామసభల వేదికగా పడడంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామసభలను పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, జిల్లా నీటియాజమాన్య సంస్థ తదితర శాఖలు సంయుక్తంగా నిర్వహించాయి. ప్రధానంగా నాలుగు అంశాలతో గ్రామాభివృద్ధికి సరికొత్త కార్యచరణని రూపొందించారు. ప్రతీ ఇంటికి విద్యుత్, కుళాయి కనెక్షన్లు, వంటగ్యాస్, వ్యక్తిగత మరుగుదొడ్డి సదుపాయం ఉండేలా ఈ కార్యక్రమం ముఖ్యఉద్దేశ్యమని ప్రజాప్రతినిధులు, అధికారులు గ్రామసభల్లో స్పష్టం చేశారు.


నూజెండ్ల: ఐనవోలు గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు


సత్తెనపల్లి: నందిగామలో జరిగిన గ్రామ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ


మాచర్ల: అడిగొప్పులలో ఉపాధిహామీ గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బ్రహ్మనందరెడ్డి


నరసరావుపేట: ఇస్సపాలెం గ్రామసభల్లో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు


నాదెండ్ల : నాదెండ్ల గ్రామసభలో గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పుల్లారావు

కూటమి పాలనలో పల్లెలకు మహర్దశ

ఎంపీ లావు

పల్నాడు జిల్లాలోని 526 పంచాయతీల్లో ఉత్సాహపూరిత వాతావరణంలో గ్రామసభలు జరిగాయి. ప్రధానంగా విద్యుత్, రహదారులు, మురుగు కాల్వలు, తాగు నీటి సమస్యలపై పల్నాడులోని పంచాయతీల ప్రజలు ప్రస్తావించారు. పెదకూరపాడు గ్రామ సభలో టీడీపీ పార్లమెంటరీ నేత, ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్, డ్వామా పీడీ జోసఫ్‌కుమార్ పాల్గొన్నారు. ఎంపీ మాట్లాడుతూ పంచాయతీలకు కూటమి ప్రభుత్వ పాలనలో మహర్దశ పట్టనున్నదని చెప్పారు. గ్రామానికి అవసరమైన ప్రగతి పనులను ప్రజలే నిర్ణయించుకునే అవకాశాన్ని గ్రామసభల ద్వారా ప్రభుత్వం కల్పించిందని భాష్యం ప్రవీణ్ తెలిపారు. చిలకలూరిపేట నియోజకవర్గం నాదెండ్లలో జరిగిన సభలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొని గ్రామాభివృద్ధికి చేపట్టాల్సిన పనులపై ప్రజల నుంచి అభిప్రాయాలు స్వీకరించారు. గ్రామ సీమల పునరుత్తేజం చేయడానికి, గ్రామ స్వరాజ్యం తీసుకురావడానికి గ్రామ సభలు దోహదపడతాయని పుల్లారావు చెప్పారు. గురజాల నియోజకవర్గం మాచవరం మండలం పిల్లుట్ల సభలో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు. దేశ చరిత్రలోనే తొలి సారిగా రాష్ట్ర వ్యాప్తంగా ఒకే సారి అన్ని పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. మాచర్ల నియోజకవర్గం దుర్గి, కారంపూడిలో జరిగిన గ్రామసభల్లో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు. జగన్‌రెడ్డి పాలనలో ఐదేళ్ల చీకట్లో మగ్గిన పంచాయతీలకు కూటమి ప్రభుత్వంలో మహర్దశ పట్టనున్నదని ఆయన చెప్పారు. వినుకొండ నియోజకవర్గం నూజెండ్ల మండలం ఐనవోలులో జరిగిన గ్రామ సభకు ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు హాజరై పనులపై ప్రజల నుంచి అభిప్రాయాలు స్వీకరించారు. జగన్‌రెడ్డి పాలనలో కనీసం బ్లీచింగ్ చల్లేందుకు కూడా నిధులు లేని దుస్థితిని పంచాయతీలు ఎదుర్కొన్నాయన్నారు. సత్తెనపల్లి మండలం నందిగామ గ్రామ సభలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఆర్థిక సంఘం నిధులను విడుదల చేసి పంచాయతీలను సీఎం చంద్రబాబు బలోపేతం చేశారని కన్నా తెలిపారు. నరసరావుపేట మండలం ఇస్సపాలెం, రొంపిచర్ల గ్రామ సభల్లో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు పాల్గొన్నారు. పంచాయతీల్లో అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నదని చెప్పారు.


పెదకూరపాడు: సభలో మాట్లాడుతున్న ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, వేదికపై పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తదితరులు

అమరావతి రైలుకు.. తొలి అడుగు



- రాజధాని రైలుమార్గానికి రూ.50.01 కోట్లు
- ఈ ఏడాది బడ్జెట్‌లో తొలిగా నిధులు కేటాయింపు
- గుంతకల్లు డబ్లింగ్‌కు రూ.480 కోట్లు, బీబీనగర్‌కు రూ.220 కోట్లు
- మోటుమర్రి - విష్ణుపురం డబ్లింగ్‌కు కూడా నిధులు
- గుంటూరు డివిజన్ పరిధిలోని ప్రాజెక్టులకు రూ.1100 కోట్లకుపైగా నిధులు
- రైల్వే పింక్‌బుక్‌లో వెలుగుచూసిన కేంద్ర బడ్జెట్ కేటాయింపులు

గుంటూరు, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): అమరావతి రైలు మార్గానికి తొలి అడుగుపడింది. గత ఐదేళ్లుగా వైసీపీ పాలనలో నిర్లక్ష్యానికి గురైన రాజధాని రైలు మార్గానికి కూటమి ప్రభుత్వంలో తొలి ఏడాదిలోనే నిధులు కేటాయింపు జరిగింది. తొలిసారిగా రూ.50.01 కోట్ల నిధులను కేటాయించడంతో సాధ్యమైనంత త్వరలోనే పనులు ప్రారంభమౌతాయని పలువురు భావిస్తున్నారు. అమరావతి రైలుతో పాటు గుంటూరు రైల్వే డివిజన్‌కి సంబంధించి కొత్త ప్రాజెక్టులు, ఇప్పటికే నిర్మాణంలో ఉన్న వాటిని మరింత ముందుకు తీసుకెళ్లేలా కేంద్రం నిధుల కేటాయింపు జరిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలోని ప్రాజెక్టులకు రూ.1100 కోట్లకు పైగా నిధులు కేటాయించడంపై రైల్వే వర్గాలతో పాటు ఉమ్మడి గుంటూరు జిల్లావాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పార్లమెంట్‌లో కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన నెల తర్వాత రైల్వే కేటాయింపులకు సంబంధించిన పింక్‌బుక్ ఎట్టకేలకు రైల్వేపోర్టల్‌లో అందుబాటులోకి రావడంతో ఈ అంశాలు వెలుగుచూశాయి. అటు కేంద్రం, ఇటు రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వాలు(డబుల్ ఇంజిన్ సర్కార్) కావడంతో ఏపీకి బడ్జెట్ కేటాయింపుల్లో మరింత ప్రాధాన్యం ఇచ్చినట్లు తేలింది. సీఎం చంద్రబాబునాయుడు, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీల ప్రయత్నాలు ఫలించినట్లు అర్థమవుతోంది. ఇంచుమించు ఏడు, ఎనిమిదేళ్ల క్రితం అమరావతి రాజధాని నూతన రైలుమార్గానికి పింక్‌బుక్‌లో చోటు దక్కింది. ఆ తర్వాత తొలిగా ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించి కేంద్రం ఉదారతను చాటుకున్నది. మరికొన్ని ప్రాజెక్టులకు కూడా భారీగానే నిధులు కేటాయించడంపై సర్వత్రా హర్షం వ్యక్తమౌతున్నది.

106 కిమీ పొడవున..

అమరావతి రాజధానికి రైలుమార్గం ఉంటే అభివృద్ధి వేగవంతంగా జరుగుతుందని 2014-19 మధ్యనే టీడీపీ ప్రభుత్వం ఆలోచన చేసింది. అప్పట్లో కేంద్రంలో ఉన్న ఎన్డీఏ-1 ప్రభుత్వంతో మాట్లాడి ప్రాజెక్టుని మంజూరు చేయించింది. ఈ రైలుమార్గం మొత్తం పొడవు 106 కిలోమీటర్లు. ఇందులో ఒక సెక్షన్ ఎర్రుపాలెం - నంబూరు మధ్య 55.8 కిలోమీటర్ల పొడవు, రెండోది అమరావతి - పెదకూరపాడు 24.5 కిలోమీటర్లు, మూడోది సత్తెనపల్లి - నరసరావుపేట 25 కిలోమీటర్ల పొడవునా డీపీఆర్ కూడా ఆమోదించారు. మొత్తం ప్రాజెక్టు నిర్మాణానికి రూ.2679.59 కోట్ల ఖర్చు అవుతుందని అంచనా వేశారు. ఈ రైలు మార్గానికి అవసరమయ్యే భూమిని రాష్ట్ర ప్రభుత్వం సేకరించి ఇవ్వాలి. అయితే ఎన్డీఏ-1 చివరలో బీజేపీ, టీడీపీకి మధ్య అభిప్రాయభేదాలతో ప్రాజెక్టు ముందుకు కదలలేదు. ఆ తర్వాత అధికారం చేపట్టిన వైసీపీ ప్రభుత్వం అసలు ఈ ప్రాజెక్టు ప్రస్తావన అనేది ఐదేళ్లలో తీసుకురాలేదు. దాంతో ఏటా కేంద్ర బడ్జెట్‌లో మొక్కుబడిగా రూ.లక్ష మాత్రమే కేటాయిస్తూ వచ్చింది. ఇప్పుడు మళ్లీ ఎన్డీఏ ప్రభుత్వం కేంద్రంలో ఏర్పడటం, అందులో టీడీపీ భాగస్వామ్యం కావడంతో అమరావతి రైలుమార్గానికి మళ్లీ మంచి రోజులొచ్చాయి.

డబ్లింగ్‌లకు నిధులే నిధులు..

ఇక నిర్మాణంలో ఉన్న నడికుడి - శ్రీకాళహస్తి నూతన రైలుమార్గం పనులను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కేంద్రం ప్రాధాన్యం ఇచ్చింది. ఎస్ ఫండ్ కింద రూ.250 కోట్లు, కేపిటల్ ఫండ్ కింద రూ.60 కోట్లు కలిపి మొత్తం రూ.310 కోట్లు కేటాయించింది. గుంటూరు - గుంతకల్లు డబ్లింగ్‌లో కీలకమైన నల్లమడ అటవీ ప్రాంతంలో పనులు చేపట్టాల్సి ఉన్నది. ఇందుకు ఖర్చు కూడా ఎక్కువ కానుండటంతో ఏకంగా ఈ బడ్జెట్‌లో రూ.480 కోట్లు కేటాయింపులు జరిపింది. రద్దీ మార్గాల్లో ఒకటిగా మారిన గుంటూరు - బీబీనగర్ డబ్లింగ్ కోసం ఇప్పటికే భూసేకరణ ప్రక్రియ ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్టుకి రూ.220 కోట్లు కేటాయించింది. విష్ణుపురం బైపాసు రైలుమార్గానికి రూ.20 కోట్లు, మోటుమర్రి - విష్ణుపురం డబ్లింగ్ ప్రాజెక్టుకి రూ.50 కోట్లు కేటాయించింది. 88 కిలోమీటర్ల పొడవునా నిర్మించనున్న ఈ రైలుమార్గంలో మోటుమర్రి వద్ద రైల్ ఓవర్ రైలు బ్రిడ్జిని కూడా నిర్మిస్తారు. అలానే గుంటూరు యార్డులో మల్టీ ట్రాకింగ్ కనెక్టివిటీ పనుల నిమిత్తం మరో రూ.50 కోట్లు కేటాయించింది.


దాచేపల్లిలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి, శ్రీ వీర్ల అంకమ్మతల్లి దేవాలయాల్లో శ్రావణ శుక్రవారం సందర్భంగా అమ్మవారిని 108 చీరలతో అలంకరించారు. మహిళలు అధిక సంఖ్యలో కుంకుమ పూజలో పాల్గొన్నారు. - దాచేపల్లి




నరసింహారావుకు.. మాచర్ల పుర పగ్గాలు

- వైసీపీకి రాజీనామా చేసిన వైస్‌చైర్మన్‌ను ఇన్‌చార్జి చైర్మన్‌గా ఎన్నిక
- ఇటీవలే పదవికి రాజీనామా చేసిన వైసీపీ చైర్మన్ చినఏసోబు
- అభివృద్ధి కోసమే పాలకవర్గంలో మార్పులన్న ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

మాచర్లటౌన్, ఆగస్టు 23: గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ లేకపోవడంతో మున్సిపల్ కౌన్సిలర్లు అందరూ ఏకగ్రీవంగా ఎన్నికవడం.. చైర్మన్, వైఎస్‌చైర్మన్ పదవులను వైసీపీ కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. అయితే సార్వత్రిక ఎన్నికల్లో మాచర్లలో కూటమి అభ్యర్థిగా జూలకంటి బ్రహ్మారెడ్డి ఘన విజయం సాధించడంతో మున్సిపల్ పాలకవర్గంలో మార్పులు చోటుచేసుకున్నాయి. ఈ క్రమంలో తొలుత ఇటీవల చైర్మన్ మాచర్ల చినఏసోబు తన పదవికి రాజీనామా చేశారు. ఆ తర్వా త వైస్ చైర్మన్‌గా ఉన్న 17వ వార్డు కౌన్సిలర్ పోలూరి నరసింహారావు వైసీపీకి రాజీనామా చేశారు. ఇటీవల కొందరు కౌన్సిలర్లు కూడా వైసీపీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ క్రమంలో శుక్రవారం పట్టణంలోని మున్సిపల్ కౌన్సిల్ హాలులో కౌన్సిల్ అత్యవసర సమావేశం నిర్వహించారు. వైసీపీకి ఇటీవల రాజీనామా చేసిన పోలూరి నరసింహారావును ఇన్‌చార్జి చైర్మన్‌గా కౌన్సిలర్లు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సమక్షంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణాభివృద్ధి కోసమే పురపాలక సంఘ పాలకవర్గంలో మార్పులు జరిగాయన్నారు. ఈ మార్పులకు రాజకీయాలకు ఎటువంటి సంబంధం లేదన్నారు. మాచర్లను సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు అంద రం కలిసి పనిచేద్దామని కోరారు. ఖాళీగా ఉన్న వైస్ చైర్మన్ పదవిని భర్తీ చేసేందుకు ఎన్నికల సంఘం అను మతి కోరుతూ సమావేశంలో తీర్మానం చేసినట్లు చె ప్పారు. నరసింహారావు మాట్లాడుతూ తనకు పద వి దక్కేందుకు సహకరించిన ఎమ్మెల్యేకి, తోటి కౌన్సిలర్ల కు కృతజ్ఞతలు తెలిపారు. నీటి సరఫరా విభాగం లో వాటర్ ప్యూరిఫైడ్‌కు అవసరమైన లిక్విడ్ క్లోరిన్ గ్యాస్ సిలిండరు కొనుగోలు కోసం రూ.5 లక్ష ల ప్రతిపాదనతో పాటు చైర్మన్ చిన ఏసో బు రాజీనామాను అత్యవసర సమావేశంలో కౌన్సి ల్ ఆమోదించింది. ఈ సమావేశంలో కమిషనర్ వెంకటదాసు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.


ఇన్‌చార్జి చైర్మన్ నరసింహారావును అభినందిస్తున్న ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి



మహేశ్ సినిమా పేరు అదేనా?

మహేశ్‌బాబు హీరోగా రాజమౌళి దర్శకత్వంలో డా.కె.ఎల్.నారాయణ నిర్మించే చిత్రానికి సంబంధించి ఓ ఆసక్తికరమైన వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మహేశ్ పుట్టినరోజున సినిమాకు సంబంధించిన అప్‌డేట్ వస్తుందని ఆశగా ఎదురు చూసిన ఆయన అభిమానులు ఏదీ రాకపోవడంతో నిరాశకు గురయ్యారు. యాక్షన్ అడ్వెంచర్‌గా ఈ సినిమా ఉంటుందన్న సమాచారం తప్ప కొత్త వార్తలేమీ బయటకు రావడం లేదు. సినిమా టీమ్ మాత్రం ప్రీ ప్రొడక్షన్ వర్క్‌లో సీరియస్‌గా నిమగ్నమై ఉంది. ఇటువంటి నేపథ్యంలో ఒక ఆసక్తికరమైన వార్త బయటకు వచ్చింది. విజువల్ డెవలప్‌మెంట్ ఆర్టిస్ట్ టీపీ విజయన్ తన ఇన్‌స్టా స్టోరీస్‌లో బంగారు వర్ణంలో ఉన్న గద్ద రెక్కలు ఉంచి మహేశ్ సినిమా టైటిల్ ఇదే అని అర్థం వచ్చేలా పోస్ట్ చేయడంతో అభిమానుల్లో చర్చ మొదలైంది. ఈ సినిమాకు 'గరుడ' అనే టైటిల్ పెట్టవచ్చు అనే ఊహాగానాలు ఊపందుకొన్నాయి. గతంలో దర్శకుడు రాజమౌళి 'బాహుబలి' తర్వాత తను చేయబోయే ప్రాజెక్ట్ 'గరుడ' అని వెల్లడించారు. ఆ ప్రాజెక్ట్ ఇదే అయి ఉంటుందని, సినిమాకు 'గరుడ' అని పేరు పెడతారని సోషల్ మీడియాలో కామెంట్స్ పెడుతున్నారు. మహేశ్ చిత్రానికి 'గరుడ' టైటిల్ ఖాయమో కాదో అధికారికంగా వెల్లడించాల్సి ఉంది.

సమంతకు ఏమైంది?




సిటాడెల్ వెబ్‌సిరీస్ ఇండియన్ వెర్షన్ 'హనీ బన్నీ'తో ప్రేక్షకులను పలకరించనున్నారు సమంత. ఆమె సినిమాలు తగ్గించినా.. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ అభిమానులతో టచ్‌లో ఉంటున్నారు. అలానే అప్పుడప్పుడు పలు ఈవెంట్లలో పాల్గొని ఫ్యాన్స్‌ను ఖుషీ చేస్తుంటారు. అయితే ఇటీవల ముంబైలో జరిగిన ఓ కార్యక్రమానికి సమంత బ్లాక్ డ్రస్సులో వచ్చారు. ఈ సందర్భంగా తీసుకున్న వీడియోను ఆమె అభిమానులతో సోషల్‌మీడియాలో పంచుకున్నారు. ఇక అప్పటి నుంచి అభిమానుల కామెంట్లు మొదలైయ్యాయి. 'సమంతకు ఏమైంది... ఆమె మునుపటిలా ఎందుకు అందంగా కనిపించట్లేదు. బరువు తగ్గినట్లుంది. ముఖంలో ఆనందం కనిపించట్లేదు' అని పలువురు అభిమానులు ఆందోళన వ్యక్తం చేశారు.

రవితేజకు శస్త్ర చికిత్స



హీరో రవితేజ కుడిచేతికి సర్జరీ జరిగింది. చికిత్స చేసిన వైద్యులు ఆయనని ఆరు వారాల పాటు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. 'ఆర్‌టీ75' సినిమా చిత్రీకరణలో రవితేజకు ఇటీవలే స్వల్ప గాయమైంది. ఆ గాయాన్ని లెక్కచేయకుండా షూటింగ్‌లో పాల్గొన్నారు. దాంతో ఆ గాయం మరింత పెద్దదవ్వడంతో డాక్టర్లు సర్జరీ చేశారు. కాగా, 'సామజవరగమన' చిత్రానికి రచయితగా పనిచేసిన భాను భోగవరపు దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తున్నారు. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు.

అలా కామెంట్ చేసినందుకు చింతిస్తున్నా



హీరో నాని నటించిన తాజా చిత్రం 'సరిపోదా శనివారం'. ఈ చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా ఓ మీడియా సమావేశంలో పాల్గొన్న ఆయన ప్రభాస్‌పై అర్షద్ వార్సీ చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. 'ఆ వ్యాఖ్యల వల్ల అర్షద్‌కు ఎప్పుడూ రానంత ఫేమ్ వచ్చింది" అని అన్నారు. అయితే ఇప్పుడా మాటలు సోషల్‌మీడియాలో హాట్ టాపిక్కయ్యాయి. ఆ మాటల వల్ల సోషల్‌మీడియాలో అభిమానులు నాని వర్సెస్ అర్షద్ అంటూ రెండు వర్గాలుగా చీలిపోయారు. తాజాగా, 'సరిపోదా శనివారం' ప్రమోషన్స్ కోసం ముంబై వెళ్లిన నాని.. తాను అర్షద్‌పై చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చారు. "అర్షద్ చాలా గొప్ప నటుడు. ఆయన గురించి అలా మాట్లాడినందుకు బాధపడుతున్నాను. నటులుగా ఉన్నప్పుడు మాట్లాడే ప్రతీ మాట విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. లేదంటే అవి వైరల్ అయ్యి ప్రమాదంగా మారే అవకాశం ఉంది. ఇప్పుడు ప్రభాస్‌పై అర్షద్ చేసిన వ్యాఖ్యల్లో.. అర్షద్‌పై నేను చేసిన వ్యాఖ్యల్లో ఆ పొరపాటే జరిగింది. నిజానికి నేను అర్షద్‌ని అలా అనాలనుకోలేదు. నా మాటలు సోషల్‌మీడియా ద్వారా అలా తప్పుదోవ పట్టాయి. నేను ఆయనపై అలా మాట్లాడినందుకు వచ్చిన రియాక్షన్స్‌ను చూసి అర్షద్ పూర్తి ఇంటర్వ్యూ చూశాను. అందులో ఆయన మాట్లాడిన మాటలు తప్పుదోవ పట్టాయని అర్థమైంది. అదే విధంగా నా వ్యాఖ్యలు కూడా మరో రకంగా ప్రజల్లోకి వెళ్లాయి" అని పేర్కొన్నారు.

హేమపై నిషేధాన్ని తొలగించిన 'మా'



నటి హేమ ఊపిరి పీల్చుకున్నారు. ఆమెపై 'మా' (మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్) నిషేధాన్ని తొలగించింది. 'మా' అధ్యక్షుడు మంచు విష్ణు ఆదేశాల మేరకు ఎగ్జిక్యూటివ్ కమిటీ ఈ నిర్ణయం తీసుకుంది. మేలో జరిగిన ఓ రేవ్ పార్టీలో ఆమె డ్రగ్స్ తీసుకుందని.. పోలీసులు నిర్వహించిన డ్రగ్స్ టెస్టులో నిర్ధారణ కావడంతో ఆమెపై 'మా' సస్పెన్షన్ విధించింది. అయితే ఆమె అందులో నిరపరాధినని పేర్కొంటూ.. ఓ ల్యాబ్‌లో మెడికల్ టెస్టులు చేసుకుని ఆ నివేదికల్ని మంచు విష్ణుకు ఓ లేఖతో పాటు అందించారు. ఈ అంశాలన్నింటినీ పరిశీలించిన 'మా' ఆమెపై సస్పెన్షన్‌ను ఎత్తివేశారు.

సినీటాకు మంచు విష్ణు లేఖ

ప్రభాస్‌పై బాలీవుడ్ అర్షద్ వార్సీ చేసిన వ్యాఖ్యలు ఎంతటి దుమారాన్ని రేపాయో తెలిసిందే. ఈ వివాదంపై స్పందిస్తూ.. మంచు విష్ణు 'మా' తరఫున 'సినీటా' (సినిమా అండ్ టీవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్) అధ్యక్షురాలు పూనమ్ ధిల్లాన్‌కు లేఖ రాశారు. "ప్రతీ ఒక్కరికి నచ్చినట్లు మాట్లాడే స్వేచ్ఛ ఉంది. కానీ ప్రభాస్‌ని కించపరుస్తూ అర్షద్ చేసిన వ్యాఖ్యల వల్ల అభిమానుల మనోభావాలు దెబ్బతిన్నాయి. సినీనటుల ఐక్యత, గౌరవాన్ని కాపాడటంలో ఎల్లప్పుడూ ముందుండే 'సినీటా'.. ఈ వివాదంపై స్పందిస్తుందని ఆశిస్తున్నాను. ఇలాంటి వ్యాఖ్యలు భవిష్యత్తులో మరోసారి పునరావృత్తం కాకుండా తగిన సూచనలు అర్షద్‌కు చేస్తారని ఆశిస్తున్నాను. మనమంతా ఒకే కుటుంబం. ఆ ఐక్యతను కొనసాగిద్దాం" అని లేఖలో పేర్కొన్నారు.

'ఎమర్జెన్సీ'ని బ్యాన్ చేయాల్సిందే!

సిక్కుల డిమాండ్



కంగనా రనౌత్ నటించిన 'ఎమర్జెన్సీ' చిత్రం ఇప్పుడు మరో వివాదంలో చిక్కుకుంది. సెప్టెంబర్ 6న ఈ సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. అయితే సిక్కుల మనోభావాలను దెబ్బ తీసే విధంగా 'ఎమర్జెన్సీ' చిత్రం ఉందనీ, సిక్కులకు వ్యతిరేకంగా రూపుదిద్దుకున్న ఈ సినిమాను వెంటనే బ్యాన్ చేయాలనీ, విడుదల చేయడానికి వీల్లేదని శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ (ఎస్‌జీపీసీ) అకల్ తక్త్ డిమాండ్ చేశాయి. ఎస్‌జీపీఎస్ ఛీఫ్ హర్‌జిందర్ సింగ్ ధామి ప్రెస్‌మీట్ ఏర్పాటు చేసి కంగనను తీవ్రంగా విమర్శించడమే కాకుండా ఆమెపై కేసు పెట్టాలని కూడా కోరారు. సిక్కులను వ్యతిరేకించే సన్నివేశాలు ఈ మధ్య సినిమాల్లో ఎక్కువ అయ్యాయనీ, అందుకే సెన్సార్‌బోర్డ్‌లో సిక్కులకు కూడా తగినంత ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. 'ఎమర్జెన్సీ' చిత్రం తీస్తున్నట్లు 2021లో కంగనా ప్రకటించినప్పటి నుంచీ ఈ సినిమాకు చిక్కులే. ఇందులో ఆమె మాజీ ప్రధాని ఇందిరాగాంధీ పాత్రను పోషిస్తూ, దర్శకత్వం వహించారు. ఇది ఇందిరా గాంధీ బయోపిక్ కాదనీ, ఓ పొలిటికల్ డ్రామా అని ఎన్నోసార్లు కంగనా వెల్లడించానా వివాదాలు ఈ సినిమాను వదల్లేదు. ఎన్నో అవరోధాలు తట్టుకుని, విడుదలకు సిద్ధం చేస్తే ఇప్పుడు సిక్కుల నుంచి కంగనాకు ప్రతిఘటన ఎదురైంది.

పెళ్లిపీటలపై మరో హీరోయిన్!



తెలుగు హీరోయిన్లు వరుసగా పెళ్లి పీటలు ఎక్కుతున్నారు. హీరో కిరణ్ అబ్బవరం, హీరోయిన్ రహస్య గోరఖ్ పెళ్లి అయిన రోజునే అంటే గురువారం రాత్రే మరో హీరోయిన్ మేఘా ఆకాశ్, ఆమె చిరకాల ప్రియుడు సాయివిష్ణుల నిశ్చితార్థం కేరళలో జరిగింది. తమకు ఎంగేజ్‌మెంట్ జరిగిన విషయాన్ని గురువారం అర్ధరాత్రి వెల్లడించి, ఫొటోలు సోషల్ మీడియాలో షేర్ చేసింది మేఘా ఆకాశ్. పెళ్లి ఎప్పుడన్నది మాత్రం ఆమె పేర్కొనలేదు. సాయివిష్ణు, మేఘా ఆకాశ్ ఆరేళ్లుగా ప్రేమలో ఉన్నారట.

17,500 కి.మీ రోడ్లు వేసేందుకు ప్రణాళిక

- రూ.500 కోట్లతో నీటి సమస్య పరిష్కారం
- గ్రామాల అభివృద్ధికి రూ.990 కోట్లు
- రెవెన్యూశాఖా మంత్రి అనగాని



వినతి పత్రాన్ని పరిశీలిస్తున్న మంత్రి అనగాని సత్యప్రసాద్

రేపల్లె, ఆగస్టు 23: కూటమి ప్రభుత్వం ద్వారా రాష్ట్రంలోని పంచాయతీల అభివృద్ధికి కృషి చేయనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, స్టాంప్ శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. నగరం మండలం ధూళిపూడిలో ఏర్పాటు చేసిన గ్రామసభకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. మంత్రి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం పంచాయతీలను నిర్వీర్యం చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా పంచాయతీల అభివృద్ధి కోసం మంజూరు చేసిన నిధులను దారి మళ్లించి జగన్ ప్రభుత్వం కోట్లు దోచుకుందన్నారు. పంచాయతీలకు మంజూరైన రూ.13 వేల కోట్లను జగన్ ప్రభుత్వం దారి మళ్లించిందన్నారు. పంచాయతీల అభివృద్ధికి రూ.990 కోట్లతో 15వ ఆర్థిక సంఘం ద్వారా నిధులు మంజూరు అయ్యాయని, రూ.500 కోట్లతో జలజీవన్ మిషన్ ద్వారా మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 70 రోజుల్లోనే ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో సీఎం చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ తీసుకు వెళ్తున్నారని అన్నారు. రాష్ట్రంలో రహదారుల అభివృద్ధికి 17,500 కి.మీ టర్లు రోడ్లు వేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. పంచాయతీల అభ్యున్నతి కోసం పవన్‌కల్యాణ్ ప్రత్యేక దృష్టిసారించారని చెప్పారు. పార్లమెంట్ సభ్యులు తన్నేటి కృష్ణ మాట్లాడుతూ ధూళిపూడి గ్రామంలో ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మంత్రి అనగాని సత్యప్రసాద్ చొరవతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను, సామాజిక ఆరోగ్య కేంద్రంగా అప్‌గ్రేడ్ చేసి 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి మాట్లాడుతూ 30 పడకల వైద్యశాలను ఏర్పాటు చేయడం మంత్రి అనగాని ముందు చూపన్నారు. రేపల్లె ఆర్డీవో హేలా షారోన్, డీసీహెచ్ డాక్టర్ శేషుకుమార్, డీఎంఅండ్‌హెచ్‌వో విజయమ్మ, జడ్పీటీసీ సభ్యురాలు నాగమణి, మాజీ ఎంపీపీ విచారపు వీరయ్య, మాజీ జడ్పీటీసీ మేకా వెంకట శివరామకృష్ణ,సంగం డైరీ డైరెక్టర్ ఎన్వీకే ప్రసాద్, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త మత్తి భాస్కరరావు పాల్గొన్నారు.

నిజాయితీగా పని చేయండి

- నిధులు దుర్వినియోగం చేస్తే సహించేదిలేదు..
- పనిచేయని వారిపై క్రిమినల్ కేసులు
- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్
- గ్రామసభలో అధికారులకు హెచ్చరిక



వల్లభాపురం గ్రామ సభలో మాట్లాడుతున్న మంత్రి నాదెండ్ల మనోహర్

కొల్లిపర, ఆగస్టు 23 : అధికారులు నిజాయితీగా పనిచేయాలని, నిధులు దుర్వినియోగం చేస్తే సహించేదిలేదని, నిజాయితీగా పని చేయని అధికారులపై అవసరమైతే క్రిమినల్ కేసులు పెట్టనున్నట్లు పౌరసరఫరాల శాఖమంత్రి నాదెండ్ల మనోహర్ హెచ్చరించారు. శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామసభల్లో భాగంగా మండల పరిధిలోని వల్లభాపురం పేరంటాళ్లమ్మ సెంటర్‌లో ఎంపీడీవో విజయలక్ష్మి అధ్యక్షతన గ్రామ సభ నిర్వ హించారు. కలెక్టర్ నాగలక్ష్మి, సబ్‌కలెక్టర్ ప్రఖార్‌జైన్‌తో కలిసి మంత్రి మనోహర్ గ్రామసభలో పాల్గొన్నారు. ఈ తొలుత శాఖల వారీగా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధుల ద్వారా గ్రామంలో ఏ విధంగా రైతులకు సహాయ పడ్డారో వివరించాలని మనోహర్ అధికారులను కోరటంతో వారి నుంచి సరైన సమాధానం రాకపోవటంతో ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎన్‌ఆర్‌జీఎస్ సిబ్బంది పని తీరు మార్చుకోవాలని హెచ్చరించారు. అనంతరం ప్రజలను ఏమైనా సమస్యలు ఉంటే చెప్పాలని అడగటంతో పెన్షన్‌లు, ఇళ్ల స్థలాలు, మంచినీటి సమస్య, ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం, మందులు, ఎరు వులు, పొలాలు వెళ్ళటానికి రహదారులు, డ్రైనేజీలు వంటి పలు సమస్యలపై మనోహర్‌కు వినతి పత్రాలు ద్వారా తెలియజేశారు.

ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ బాపూజీ గ్రామ స్వరాజ్యం కోసం కన్నకలలను నేరవేర్చేటందుకు ఎక్కడ అవినీతి లేకుండా పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడం కోసం ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ తీసుకున్న నిర్ణయం మేరకు రాష్ట్రవ్యాప్తంగా 13,362 గ్రామ సభలు నిర్వహించడం హర్షణీయమన్నారు. మూడు నెలల్లో నిధులు తీసుకువచ్చి గ్రామాలాభివృద్ధికి కృషి చేయనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో నిధులు దుర్వినియోగం జరిగాయని తాను ప్రక్షాళన చేయనున్నట్లు చెప్పారు. ప్రభుత్వం నిజాయితీగా పని చేస్తుందని అధికారులు కూడా నిజాయితీగా పని చేయాలని లేనిపక్షంలో వెళ్ళిపోవచ్చని తెలియజేశారు. రైతుల ప్రయోజనాలను కాపాడేలా ప్రభుత్వం ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ ప్రణాళికా బద్ధంగా గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. జిల్లాలో 300 ఎకరాల్లో హార్టికల్చర్‌ను సాగుచేసేలా లక్ష్యంగా పెట్టుకున్నామని అందుకు ప్రభుత్వం సహాయం చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ పద్మావతి, ఉపసర్పంచ్ అవుతు పోతిరెడ్డి, డ్వామా పీడీ ఉమాదేవి, ఉద్యానవన శాఖాధికారి రవీంద్ర, నాయకులు వంగా సాంబిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు ఉపాధి కల్పనే లక్ష్యం



మాట్లాడుతున్న చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి సునీత

భట్టిప్రోలు (కొల్లూరు), ఆగస్టు 23 : చేనేత పరిశ్రమను ప్రోత్సహించి కార్మికులకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కె.సునీత పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఐలవరం ఖాదీ సొసైటీలో టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ చేనేత పరిశ్రమ అభివృద్ధి కోసం ప్రకాశం పంతులు ఎంతో శ్రమించారన్నారు. ఆయన జయంతి వేడుకలను నిర్వహించి ఆయన జీవిత చరిత్ర తెలియజేయాలనే ఉద్దేశంతో ఖాదీ సొసైటీలు నిర్వహించినట్లు చెప్పారు. చేనేత కార్మికులు వస్త్రాల తయారీకి ఆసక్తి కనబరచాలన్నారు. చేనేత వస్త్రాల తరహాలోనే ఖాదీ వస్త్రాల తయారీ ఉంటుందని, కార్మికులకు ఎంత వేతనం కావాలో చెబితే ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతామన్నారు. సొసైటీలో ఉన్న ఖాదీ వస్త్రాలను ఆమె పరిశీలన చేశారు. చేనేత జౌళి శాఖ కమిషనర్ జి.రేణుకారాణి, ఖాదీ ఇండస్ట్రీ బోర్డు సీఈవో నాయక్, జాయింట్ డైరెక్టర్ కె.కన్నబాబు, గుంటూరు, బాపట్ల డీహెచ్‌టీవోలు రాజవర్దన్, డిప్యూటీ కమిషనర్ నాగేశ్వరరావు, సర్పంచి కోటేశ్వరరావు, ఎంపీటీసీ శ్రీనివాసరావు, సొసైటీ మేనేజర్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రకాశం బ్యారేజి దిగువకు 21,900 క్యూసెక్కులు

తాడేపల్లి టౌన్, ఆగస్టు 23: ఎగువ ప్రాజెక్టుల నుంచి నీటిని విడుదల చేస్తుండడంతో ప్రకాశం బ్యారేజి నుంచి దిగువకు నీటిని విడుదల కొనసాగుతోంది. పులిచింతల ప్రాజెక్టు నుంచి 38,742 క్యూసెక్కుల వరద నీరు ప్రకాశం బ్యారేజి వద్దకు చేరుతున్నట్టు నీటిపారుదల శాఖ జేఈ అజముద్దీన్ తెలిపారు. బ్యారేజి రిజర్వాయర్‌లో 12 అడుగుల నీటిమట్టం కొనసాగుతుండగా 30 గేట్లను 1 అడుగు ఎత్తి దిగువకు 21,900 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. తూర్పు, పశ్చిమ డెల్టా కాలువలకు 16,842 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు జేఈ తెలిపారు.

బెయిల్‌కి పూచీకత్తుగా నకిలీ పత్రాలు

కొల్లూరు, ఆగస్టు 23: బెయిల్‌కి పూచీకత్తుగా కోర్టుకు సమర్పించిన పత్రాలపై కోర్టు ఆదేశాల మేరకు తెనాలి పోలీసులు విచారణ జరిపారు. కొల్లూరు గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న బి.మల్లికార్జున సంతకం, స్టాంపులతో కొండేటి నాగజ్యోతి, కొండేటి గోపికృష్ణ, మండవ రమాదేవి పేర్లపై వారి ఆస్తికి సంబంధించిన విలువ ధ్రువపత్రాలను బెయిల్ నిమిత్తం ఈ నెల 13వ తేదీన మంజూరు చేసినట్లుగా కోర్టుకు సమర్పించారు. ఆ పత్రాలు ఒరిజినలా లేక నకిలీవా నిర్ధారించాలని కోర్టు వారు తెనాలి పోలీసులను ఆదేశించగా, వారు సంబంధిత కార్యదర్శికి పంపించారు. వాటిని పరిశీలించిన కార్యదర్శి ఆ పత్రాలు తాను మంజూరు చేయలేదని తన సంతకం ఫోర్జరీ చేయడంతో పాటు కార్యాలయ స్టాంపును కూడా తయారు చేసి వేసినట్లుగా గుర్తించారు. దీంతో సదరు వ్యక్తులపై కొల్లూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, కోర్టుకు సమర్పించిన అసలు పత్రాలు ఉంటేనే ఫిర్యాదు స్వీకరిస్తామని ఏఎస్‌ఐ చెప్పినట్లు కార్యదర్శి తెలిపారు.

సీఎంఏలో శ్రీమేధ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న అన్నా నందకిషోర్

గుంటూరు(విద్య),ఆగస్టు 23: జాతీయ స్థాయిలో ది ఇనిస్టిట్యూట్ ఆఫ్‌కాస్ట్ అకౌంటెన్సీ ఆఫ్ ఇండియా విడుదల చేసిన సీఎంఏ ఫలితాల్లో శ్రీమేధ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని ఛైర్మన్ అన్నా నందకిషోర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తమ విద్యార్థి షేక్ ఇర్ఫాన్ 557 మార్కులతో 19వ ర్యాంకు, అన్నా ధీరజ్ 543 మార్కులతో 27వ ర్యాంకు సాధించారని తెలిపారు. అదేవిధంగాడి.లక్ష్మీనరసింహా 460 మార్కులు, ఎన్.స్తుతిహర్షిత 448, టి.రూపశ్రీ 439, టి.వరలక్ష్మీ 436 మార్కులు సాధించారని తెలిపారు. విద్యార్థులను డైరెక్టర్ శ్రీలక్ష్మి, అధ్యాపకులు అభినందించారు.

జిల్లా సబ్‌జూనియర్ ఖోఖో జట్ల ఎంపిక

నకరికల్లు, ఆగస్టు 23: సెప్టెంబరు 1న నరసరావుపేట శంకర భారతీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉమ్మడి గుంటూరు జిల్లా సబ్‌జూనియర్ బాలబాలికల ఖోఖో జట్ల ఎంపిక జరుగనున్నట్లు ఉమ్మడి గుంటూరు జిల్లా ఖోఖో అసోసియేషన్ కార్యదర్శి చింతా పుల్లయ్య తెలిపారు. ఎంపికైన జట్లు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారన్నారు. ఈ ఎంపికలో పాల్గొనే బాలబాలికలు అక్టోబరు 1, 2010న గాని ఆ తరువాత గాని పుట్టినవారై ఉండాలన్నారు. వయస్సు, ఎత్తు, బరువు కలిపి మొత్తం 217 పాయింట్లు మించి ఉండకూడదన్నారు. ఒక పాఠశాల నుంచి ముగ్గురు లేదా నలుగురు మాత్రమే పాల్గొనాలన్నారు. ఎంపికలకు వయస్సు ధ్రువీకరణ పత్రంతో హాజరుకావాలన్నారు. వివరాలకు నరసరావుపేట శంకర భారతీపురం ఫిజికల్ డైరెక్టర్ జి.ఝాన్సీరాణి 9949533234 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

సప్త పర్వతాలు అధిరోహించడమే లక్ష్యం



సర్టిఫికెట్, మెడల్‌తో అన్నపూర్ణ

తాడేపల్లి టౌన్, ఆగస్టు 23: ఐరోపా ఖండంలోని అతి పెద్దదైన ఎల్బ్రస్ పర్వతాన్ని అలవోకగా అధిరోహించిన బండారు అన్న పూర్ణ శుక్రవారం గుంటూరు జిల్లా తాడేపల్లిలోని ఆమె సొంతింటికి వచ్చారు. శ్రావణ శుక్రవారం సందర్భంగా పూజలు చేసుకుని కుటుంబసభ్యుల నడుమ ఆనందోత్సాహాలతో గడిపారు. ఈ సం దర్భంగా ఆమె విలేకర్లతో మాట్లాడు తూ బాల్యం నుంచి కొండలు ఎక్కడానికి, పర్వతారోహణ ఆసక్తి ఉన్నా ఎవరూ స్వాగతించే వారు కాదని అన్నారు. తండ్రి రామచంద్రరావు స్ఫూర్తి , భర్త మహేష్‌రెడ్డి ప్రోద్బలంతో తాను అనుకున్న లక్ష్యాలను సాధించగలుగుతున్నానని తెలిపారు. మెరైన్ కోట్స్ షిప్స్‌లో పెయింటింగ్ మార్కెటింగ్ చేసే భర్త మహేష్‌రెడ్డి ఉద్యోగరీత్యా సౌదీలోని జెద్దాలో నివాసం ఉంటున్నామని చెప్పారు. అక్కడే ఇంటర్నేషనల్ ఇండియన్ స్కూల్‌లో బయాలజీ టీచర్‌గా పని చేస్తున్నట్టు అన్నపూర్ణ తెలిపారు.

వైసీపీ ఎంపీపీ రాజీనామా



సంతోష రూపవాణి

దుగ్గిరాల, ఆగస్టు 23: దుగ్గిరాల మండల అధ్యక్షురాలు దానబోయిన సంతోషరూపవాణి తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు శుక్రవారం ప్రకటించారు. అనివార్యకారణాలతో రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించిన ఆమె తనకు సహకరించిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. గత మండల పరిషత్ ఎన్నికల్లో ఎంపీపీ స్థానం బీసీ(మహిళ)కి రిజర్వ్ చేశారు. కాగా మొత్తం 18 స్థానాల్లో తె.దే.పా 9, జనసేన 1, మొత్తం 10 మంది సభ్యుల మద్దతుతో తె.దే.పా సభ్యులు విజయం సాధించి 2 స్థానాలు ఆధిక్యత కలిగి ఉన్నారు. సభ్యుల సంఖ్య ప్రకారం గెలుపొందిన వారిలో తె.దే.పాకు చెందిన ఏకైక బీసీ(ముస్లిం మైనార్టీ) సభ్యురాలు చిలువూరు ఎంపీటీసీ షేక్ జబీన్‌కు ఎంపీపీ పదవి దక్కాల్సి ఉంది. ఆమె కుటుంబీకులందరికీ బీసీ సర్టిఫికెట్లు ఉన్నప్పటికీ, పలు రాజకీయ కారణాలతో అప్పటి తహసీల్దార్ మల్లీశ్వరి తమకు బీసీ సర్టిఫికెట్ ఇవ్వడం లేదంటూ, తనకు జరిగిన అన్యాయంపై హైకోర్టును ఆశ్రయించినప్పటికీ ఫలితం లేకపోయింది. కారణాలేవైనప్పటికీ తె.దే.పా అధికారంలోకి వచ్చాక జరిగిన తొలి మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలోనే ఎంపీపీ రాజీనామానాతో జబీన్‌ను ఎంపీపీగా ఎన్నుకునేందుకు మార్గం సుగమమైంది.

అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఇద్దరు ఎంపిక



షానూన్, సాదియా అల్‌మాస్‌తో అసోసియేషన్ ప్రతినిధుల

మంగళగిరి సిటీ, ఆగస్టు 23: ఈ నెల 28 నుంచి సెప్టెంబరు 8వ తేదీ వరకు మాల్టా దేశంలో జరుగనున్న అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్ పోటీలకు భారత జట్టు తరపున ప్రాతినిధ్యం వహించేందుకు గుంటూరు జిల్లా నుంచి ఇద్దరు మహిళా లిఫ్టర్లు ఎంపికైనట్టు పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొమ్మాకుల విజయ భాస్కరరావు, ప్రధాన కార్యదర్శి షేక్ సంధాని తెలిపారు. జూనియర్స్ 43 కిలోల విభాగంలో తెనాలి పట్టణానికి చెందిన ఎం.షానూన్, 57 కిలోల విభాగంలో మంగళగిరికి చెందిన షేక్ సాదియా అల్‌మాస్ ఎంపికైనట్టు వెల్లడించారు. ఎంపికైన లిఫ్టర్లు అంతర్జాతీయ వేదికపై అద్భుతంగా రాణించి దేశానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. షానూన్, సాదియా అల్‌మాస్‌ను రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు గంటా వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సకల సూర్యనారాయణ, ప్రతినిధులు సకల కోటేశ్వరరావుర, మద్ది ప్రభాకర్ తదితరులు అభినందించారు

టీడీపీలో చేరిన నకరికల్లు ఎంపీపీ



కన్నా సమక్షంలో టీడీపీలో చేరిన నకరికల్లు ఎంపీపీ,వైసీపీ నేతలు

నకరికల్లు,ఆగస్టు23: నకరికల్లు మండల పరిషత్ అధ్యక్షురాలు మేచారపు అనూరాధ ఆమె భర్త రామాంజినేయులు ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ సమక్షంలో శుక్రవారం టీడీపీలో చేరారు. గుండ్లపల్లికి చెందిన అనూరాధ వైసీపీ ఎంపీటీసీగా గెలిచి ఎంపీపీగా ఎన్నికైనారు. ఎంపీపీతో పాటు గుండ్లపల్లి ఉపసర్పంచి జూపల్లి మోసయ్య, పగడాల బోదయ్య, మేకల దానియేలు, మేచారపు బ్రహ్మయ్య వైసీపీని వీడి టీడీపీలో చేరారు. ఎన్నికలకు ముందే వైసీపీ కి చెందిన జడ్పీటీసీ జూనెబోయిన హరీష్ టీడీపీలో చేరారు.

టీడీపీ వర్గీయులపై వైసీపీ దాడి

- టీడీపీ కార్యకర్తకు కత్తిపోట్లు



కత్తి పోట్లకు గురైన మధన మోహన్

పొన్నూరుటౌన్, ఆగస్టు23: టీడీపీ కార్యకర్తలపై వైసీపీ నాయకుడు కత్తితో దాడి చేసిన సంఘటన పొన్నూరు మండలం మునిపల్లె గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల మేరకు మునిపల్లె గ్రామానికి చెందిన అన్నపురెడ్డి మధన మోహన్, శ్రీకాంత్ టీడీపీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. 2019 ఎన్నికల సమయంలో వైసీపీ నాయకుడు గోపిశెట్టి శివ నాగేశ్వరరావు టీడీపీ కార్యకర్తలపై దాడి చేయటమే కాకుండా తిరిగి వారిపైనే కేసులు పెట్టించారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కూడ మదన్ మోహన్ టీడీపీలో క్రియాశీలకంగా వ్యవహరించాడు. దీంతో ఎరువులు తెచ్చుకోవడానికి మదన్ మోహన్ వెళ్తుండగా గోపిశెట్టి శివనాగేశ్వరరావు కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపడిచాడు. అడ్డుకోబోయిన శ్రీకాంత్ కూడా గాయ పడ్డాడు. కత్తిపోట్లకు గురైన మదన్‌మోహన్‌పై శివనాగేశ్వరరావు కుటుంబ సభ్యులు కూడా సీసాలతో దాడి చేసినట్లు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితులు పొన్నూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. రూరల్ పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

1.0551 ఎంయూల విద్యుదుత్పత్తి

రెంటచింతల, ఆగస్టు 23: సాగర్ టెయిల్‌పాండ్ విద్యుత్ ప్రాజెక్టులో గురువారం రాత్రి 12 గంటల వరకు 2 యూనిట్ల ద్వారా 1.0551 ఎంయూల విద్యుత్ ఉత్పత్తి చేసినట్లు ఎస్‌ఈ కె.వెంకటరమణ చెప్పారు. ప్రాజెక్టుకున్న 3 గేట్లను ఎత్తి 21,258, టీఆర్‌సీ ద్వారా 8512 క్యూసెక్కులు పులిచింతలకు విడుదల చేస్తున్నామన్నారు. సాగర్ నుంచి 29700 క్యూసెక్కులు వస్తుందన్నారు. రిజర్వాయర్‌లో 7.05 టీఎంసీల నీరుందన్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

- విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.75
- నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	114, 122,133
చికెన్ విత్ స్కిన్	216.00
చికెన్ స్కిన్ లెస్	226.00

టీడీపీ కార్యకర్తపై హత్యాయత్నం



చికిత్స పొందుతున్న మక్కెన స్వామి

వినుకొండటౌన్, ఆగస్టు 23: మండలంలోని పిట్టంబండ గ్రామంలో మాజీ ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు పీఏ శివ ఆధ్వర్యంలో టీడీపీ కార్యకర్త మక్కెన స్వామిపై హత్యాయత్నానికి పాల్పడిన సంఘటనపై గురువారం పోలీసులకు ఫిర్యాదు అందింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు రంజిత్ సింగ్ కాపు కాచి బీరు బాటిల్స్, కర్రలతో దాడి చేయడంతో స్వామికి తీవ్రగాయాలు అయ్యాయి. ప్రథమ చికిత్స అనంతరం స్వామిని నర్సరావుపేటలోని ఆసుపత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు, పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

46,598 టిక్కీల మిర్చి అమ్మకం

గుంటూరు, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు శుక్రవారం 41,847 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా అందులో 46,598 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్‌కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఐ వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. ఇంకా యార్డులో 14,813 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			ఏసీ కామన్ వెరైటీ		
334	7500	17000	334	9200	13500
నెంబరు. 5	10000	12500	నెంబరు. 5	9500	12200
273	10000	12500	273	10000	12500
341	8700	16500	341	9000	15000
4884	10600	12500	4884	9000	10000
సూపర్ 10	12700	12700	సూపర్ 10	11500	11500
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ			ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	7500	18700	తేజ	9000	18800
బ్యాడిగి	9000	16000	బ్యాడిగి	8500	13000
దేవనూరుడీలక్స్	8500	14500	దేవనూరుడీలక్స్	8500	16000
తెల్లకాయలు	4500	12000	తెల్లకాయలు	5000	11500

పల్నాడు వార్తలు

మాచర్ల ◆ గురజాల ◆ సత్తెనపల్లి ◆ పెదకూరపాడు



కారంపూడి గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

నిత్య శ్రామికుడు సీఎం చంద్రబాబు

● ఇచ్చిన హామీలన్నీ అమలుచేస్తాం ● ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

● విజయవంతంగా గ్రామ సభలు ప్రారంభం

దుర్గి, ఆగస్టు 23: అప్పులకుప్పగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో నడిపేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిత్య శ్రామికుడిగా పనిచేస్తున్నారని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని అడిగొప్పులలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన గ్రామసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లోనే సీఎం చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌లు ఎంతో పారదర్శకంగా పనిచేస్తున్నారన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో గ్రామాల్లో అభివృద్ధి జాడే లేదని, అవినీతి, అక్రమాలు, ఆక్రమణలు, భూ కబ్జాలతో ఆపార్టీ నేతలు పూర్తిగా తలమునకలై పోయారన్నారు. ఇప్పుడు రాష్ట్రాన్ని పునఃనిర్మించే బాధ్యత కూటమి ప్రభుత్వంపై పడిందన్నారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా దుర్గి మండలానికి రూ.2.35 కోట్లు ప్రతిపాదించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ యేచూరి సునీత సాయిశంకర్, ఎంపీడీవో గుప్తా, టీడీపీ, జనసేన నేతలు పలువురు పాల్గొన్నారు. అలాగే మండలంలోని 14 గ్రామ పంచాయతీల్లోనూ గ్రామసభలు నిర్వహించారు.

కారంపూడి: ఉపాధిహామీ పనుల్లో అధికారులు, సిబ్బంది అవినీతికి పాల్పడితే సహించేది లేదని ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి హెచ్చరించారు. కారంపూడిలో నిర్వహించిన ఉపాధిహామీ గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ ప్రసాదరావు, డిప్యూటీ తహసీల్దార్ కీర్తి సుధాస్రవంతి, కార్యదర్శి కశ్యపనాయక్ తదితరులు పాల్గొన్నారు.

మాచర్ల రూరల్: మండలంలోని తాళ్లపల్లిలో శుక్రవారం సర్పంచ్ పసుపులేటి బ్రహ్మానాయుడు ఆధ్వర్యాన ఉపాధిహామీ గ్రామసభలు నిర్వహించారు. గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా చేపట్టాల్సిన పనులపై గ్రామస్థులను అడిగి తెలుసుకొని ఆమోదించారు. కార్యక్రమంలో సర్పంచ్ బ్రహ్మానాయుడు, ఈవోపీఆర్డీ కోటేశ్వరరావు, ఏపీవో శ్రీనివాసరావు, సెక్రటరీ వెంకట్రామయ్య, వీఆర్వో నాగేశ్వరరావు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తి: మండలంలోని ఉప్పలపాడులో నిర్వహించిన గ్రామసభలో స్పెషలాఫీసర్ జగదీష్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీదేవి పాల్గొన్నారు శిరిగిరిపాడు గ్రామసభలో టీడీపీ నేతలు కుర్రి శివారెడ్డి, కళ్లం రామాంజిరెడ్డిలు పాల్గొని గ్రామస్థుల నుంచి అర్జీలను స్వీకరించారు. కార్యక్రమాల్లో సర్పంచ్ గోవిందు, సామినేని నరసయ్య, నర్రా గురవారెడ్డి, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

రెంటచింతల: మండలంలోని 11 గ్రామాల్లో ఉపాధి హామీ గ్రామ సభలను నిర్వహించారు. ఆయా గ్రామ సర్పంచ్‌ల అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీడీవో మహాలక్ష్మి, స్పెషలాఫీసర్ శర్మ మాట్లాడుతూ ఉపాధిహామి పథకం కింద సిమెంట్ రోడ్లు, కాలువలు, గోకుల షెడ్లు, బీటీ రోడ్లు ఏర్పాటుచేసుకునేందుకు అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ఉపాధి హామి ఏపీవో జయచంద్ర, సర్పంచ్‌లు మందలపు విజయలక్ష్మి, గొట్టం ప్రమీల, నాలబాలు నాయక్, ఈవో పీఆర్డీ కోటేశ్వరరావు, టీడీపీ నేతలు, అధికారులు పాల్గొన్నారు.

గ్రామాల సమగ్రాభివృద్ధికి ప్రాధాన్యం



నందిగామ గ్రామ సభలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే కన్నా

● పంచాయతీలకు ఊపిరి పోస్తున్న సీఎం చంద్రబాబు

● నందిగామ గ్రామసభలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి, ఆగస్టు 23: కూటమి ప్రభుత్వం గ్రామాల సమగ్రాభివృద్ధికి పాధాన్యమిస్తుందని సత్తెనపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం మండలంలోని నందిగామలో గ్రామ సర్పంచ్ బలిజేపల్లి రమాదేవి అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభలో ఎమ్మెల్యే కన్నా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గ్రామీణ స్వరాజ్యానికి పెద్దపీట వెస్తున్నారన్నారు. జీవంకోల్పోయిన పంచాయతీ వ్యవస్థకు చంద్రబాబు ఊపిరిపోశారన్నారు. జగన్ పాలనలో చీకటిలో మగ్గిన గ్రామాలు నేడు మెరుగులతో నిండబోతున్నాయన్నారు. వైసీపీ హయంలో జగన్‌మోహన్‌రెడ్డి పంచాయతీలకు చెందాల్సిన వేలకోట్ల రూపాయల నిధులను తన సొంత ఖాతాలకు మళ్లించి గ్రామాలకు ద్రోహం చేస్తే, చంద్రబాబునాయుడు సీఎంగా బాధ్యతలు చేపట్టినన రెండు నెలలకే గ్రామాల అభివృద్ధికి కృషిచేస్తున్నారని కొనియాడారు. గ్రామ సభలలో అభివృద్ధి పనులను గుర్తించి అవసరమైన పనులకు ఉపాధి నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సత్యన్నారాయణ, ప్రత్యేక అధికారి జోషప్, ఆళ్ళ సాంబయ్య, బీమినేని వందనాదేవి, మన్నెం శివనాగ మల్లేశ్వరరావు, కట్టా శంకరరావు, ఆళ్ళ అమరేశ్వరరావు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజుపాలెం : ఉపాధి నిధులతో మండలంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని గుంటూరు జిల్లా పరిషత్ సీఈవో వసంతరాయుడు సూచించారు. శుక్రవారం రాజుపాలెం గ్రామ సచివాలయ ఆవరణంలో ఏర్పాటుచేసిన సభకు గుంటూరుజిల్లా పరిషత్ సీఈవో వసంతరాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో నెలకొన్న సమస్యలను సభ దృష్టికి తీసుకురావటంతో పాటు ఉపాధి హామీ పథకం కింద చెపట్టబోవు పనులను గుర్తించి తీర్మానం చేసుకొని ఆమోదింపచేసుకోవాలని ఆయన సూచించారు. ఈసందర్భంగా మండలంలో మొత్తం 17 గ్రామ పంచాయతీలలో 45 పనులకు గాను రూ.2.27 కోట్ల కేటాయించినట్లు ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో మండల అధికారులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, స్థానిక టీడీపీ నేతలు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామ సభలను నిర్వహించారు.

ముప్పాళ్ళ: మండలంలోని అన్ని గ్రామాలలో శుక్రవారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల గుర్తింపు గ్రామ సభలను సర్పంచుల ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ సభలలో ఎంపీడీవో పీ. పుట్టారెడ్డి, తహసీల్దార్ ఎం. భవానీ శంకర్, ఈవోపీఆర్డీ రూపవతి, ఏపీవో ఏడుకొండలు మండల స్థాయి అధికారులు పలువురు పాల్గొన్నారు. ఎక్కువ పనులను గుర్తించి, అడిగిన వారందరికీ పనిదినాలను కల్పించాలని ఎంపీడీవో, తహసీల్దార్‌లు సూచించారు.



నందిగామాలో గ్రామ సభకు హాజరైన ప్రజలు

ప్రజలకు జవాబుదారీగా పనిచేయాలి



పిల్లుట్ల గ్రామసభలో జాబ్‌కార్డులు అందజేస్తున్న ఎమ్మెల్యే యరపతినేని

● గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని అభివృద్ధి చేద్దాం

● గురజాలను మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుదాం

● ఉపాధిహామీ గ్రామసభలో ఎమ్మెల్యే యరపతినేని

మాచవరం, ఆగస్టు23: ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రజలకు జవాబుదారీగా పనిచేయాలే తప్ప వారిపై పెత్తనం చేయకూడదని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మాచవరం మండలంలోని పిల్లుట్ల గ్రామంలో సర్పంచ్ లఘుమవరపు శివపార్వతి అధ్యక్షతన జాతీయ ఉపాధిహామీ పథకం గ్రామ సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగాహాజరైన ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం వ్యవస్థలన్నిటిని నిర్వీర్యం చేసిందని, గ్రామ ప్రథమ పౌరుడైన సర్పంచ్‌కి అధికారాలు లేకుండా చేసి గ్రామాభివృద్ధి కుంటుపడేటా చేసిందన్నారు. గ్రామాల్లో 2014- 2019 మధ్య జరిగిన అభివృద్ధి తప్ప గత ఐదేళ్లలో అభివృద్ధి శూన్యమన్నారు. ఉపాధిహామీ పథకం కింద గ్రామాల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేసుకోవచ్చునన్నారు. ఇప్పటికే మాచవరం మండలానికి రూ.2 కోట్లు నిధులు ఇవ్వడం జరిగిందని, గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. రానున్న ఐదేళ్ల కాలంలో నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రణాళికలు ఏర్పాటు చేసుకొని నిధులు తీసుకొచ్చి మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి పని చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో లింకు రోడ్లను సీసీ రోడ్లుగా మార్చేందుకు, కృష్ణానదిపై లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేసేందుకు నాబార్డు నిధులు తీసుకురానున్నట్లు తెలిపారు. గోవిందాపురం లిఫ్ట్ ఇరిగేషన్‌ను కొత్తపాలెం, పిల్లుట్ల, మల్లవోలు తదితర గ్రామాలకు పొడిగించడం జరుగుతుందన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా పనులు చేపట్టి ఇంటింటికి మంచినీటి కుళాయి ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మాచవరం మండలంలో వివిధ శాఖలలో సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులు కృషిచేయాలని సూచించారు. ముందుగా ఎమ్మెల్యే యరపతినేని మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు జాబ్‌కార్డులు అందజేశారు కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి రమణయ్య, మండల ప్రత్యేక అధికారి శ్రీకృష్ణదేవరాయలు, సమితి మాజీ అధ్యక్షుడు ధనుంజయరెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ బడిగుంచల వెంకటేశ్వర్లు, దున్నా చెన్నయ్యచౌదరి, లఘుమవరపు సాంబశివరావు, సత్యనారాయణరాజు, ఎంపీడీవో ప్రసాద్, ఈవోఆర్డీ వెంగళరావు, తహసీల్దార్ క్షమారాణి, పీఆర్ఐ డీఈ ముత్తయ్య, టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు పాల్గొన్నారు.

పిడుగురాళ్ల : జానపాడులో జరిగిన గ్రామసభలో తహసీల్దార్ మధుబాబు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాల పరిధిలో ప్రజలకు అవసరమైన ముఖ్య అవసరాలను తీర్చడానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నాయన్నారు. ఇందులో భాగంగా తాగునీరు, సిసి రోడ్లు, వీధి దీపాలు, ఇంటింటికి మరుగుదొడ్డి, 100 రోజుల ఉపాధి పనితో పాటు మరికొన్ని మౌలిక వసతులు కల్పించేందుకు ప్రత్యేకనిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో కాశయ్య సర్పంచ్ మర్యాదరావు, ఎంపీటీసీ సాతులూరి బాబు, పంచాయతీ కార్యదర్శి స్వామినాయక్, తదితరులు పాల్గొన్నారు. మండలంలోని అన్ని పంచాయతీలలో గ్రామసభలు జరిగాయి.

దాచేపల్లి : కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణ గ్రామ పంచాయతీ, ఉపాధిహామీ గ్రామసభలు శుక్రవారం దాచేపల్లి మండలంలో జరిగాయి. గ్రామాలలో ఏర్పాటు చేసిన గ్రామసభలలో ప్రత్యేక అధికారులుగా నియమించిన అధికారులు ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. డిప్యూటీ సీఎం, రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖా మాత్యులు పవన్‌కల్యాణ్ గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించారని వివరించారు. ఆయా కార్యక్రమాలలో తహసీల్దార్, ఎంపీడీవో, ఎంఈవో, ఉపాధిహామీ ఏపీఎంలు, ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారులు, సర్పంచ్‌లు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



జానపాడు గ్రామసభలో మాట్లాడుతున్న తహసీల్దార్ మధుబాబు, సర్పంచ్‌లు

టంగుటూరి ప్రకాశం త్యాగం చిరస్మరణీయం

దాచేపల్లి,ఆగస్టు23: స్వాతంత్ర్య సమరయోధుడు, ఆంధ్రరాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి కార్యక్రమాన్ని శుక్రవారం దాచేపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర మైనారిటీ నాయకులు కరాలపాటి జానీ టంగుటూరి సేవలను కొనియాడారు. మద్రాస్‌లో సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలు, తుపాకీ ఎదురుగా గుండెను చూపి ఆంధ్రకేసరిగా పేరు పొందారు. 1953లో తొలి తెలుగు ముఖ్యమంత్రి అయ్యారు. 13 నెలల పాలనలో 14 నీటిపారుదల ప్రాజెక్టులు స్థాపించారు. కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

తహశీల్దార్ కరుణకుమార్‌తో సమావేశమైన టీడీపీ నేతలు

ప్రధాన రహదారిని విస్తరించండి : టీడీపీ నేతల వినతి

రెంటచింతల,ఆగస్టు 23: మాచర్ల గుంటూరు ప్రధాన రహదారిని విస్తరించాలని, ట్రాఫిక్‌తో అటు పాదచారులు, ఇటు ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇక్కట్లను ఎదుర్కొంటున్నారని టీడీపీ మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు గొంటు సుమంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రతినిధుల బృందం శుక్రవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో రహదారి వెంట ఏర్పాటుచేసే విద్యుత్ స్తంభాలు అడ్డదిడ్డంగా వున్నాయని, తహసీల్దార్ కార్యాలయం నుంచి రైల్వే స్టేషన్ వరకు ఆక్రమణలు తొలగించాలని కోరారు. తహసీల్దారు కరుణకుమార్ స్పందిస్తూ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎన్‌హెచ్ ప్రతినిధి రత్నం, టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఎం.రాజారెడ్డి, బీ.రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ రాజ్‌కుమార్, శ్రీను, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇసుక స్టాక్ పాయింట్ పరిశీలన

అచ్చంపేట అగస్టు 23: మండలంలోని మాదిపాడు వద్దనున్న ఇసుక స్టాక్ పాయింట్‌ను శుక్రవారం జేసీ సూరజ్ దనుం జయ్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ స్టాక్ పాయింట్‌లో 30వేల టన్నుల ఇసుక నిల్వలు ఉన్నాయని ప్రతి అదికారి సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. స్టాక్ పాయింట్ వద్దనున్న రికార్డులు సక్రమంగా ఉండేలా చూడాలన్నారు. జేసీతో పాటు ఆర్డీవో మురళి, మైనింగ్ ఏడీ నాగిణి, స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించొద్దు

మాచర్లటౌన్, ఆగస్టు 23: పట్టణంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే ఆటో డ్రైవర్లపై చర్యలు తప్పవని పట్టణ సీఐ పీ.ప్రభాకరరావు హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌లో ఆయన ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈసందర్భంగా సీఐ ప్రభాకరరావు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని, ఒంటరి మహిళలతో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.



పెదకూరపాడు గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుతాం

● గ్రామసభలో పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

● హాజరైన ఎంపీ శ్రీకృష్ణదేవరాయులు

పెదకూరపాడు, ఆగస్టు 23 : కూటమి ప్రభుత్వ పాలనలో గ్రామాలను ఆదర్శయుతంగా తీర్చిదిద్దుతామని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. శుక్రవారం నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడు పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ గుడిపూడి రాజు అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్‌తో పాటు నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రవీణ్ మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వం గ్రామాలను సర్వనాశనం చేసిందని, పంచాయతీ పాలనను నిర్వీర్యం చేసి సర్పంచ్‌ల అధికారాలను కాలరాసి వేసిందన్నారు. కూటమి ప్రభుత్వం మాత్రం అందుకు భిన్నంగా గ్రామ పాలనను సుసంపన్నం చేస్తుందన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించే విధంగా ప్రభుత్వం గ్రామ సభలను నిర్వహిస్తుందని, గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారాన్ని అందించాలన్నారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ.. పేదలందరికి 100 రోజుల పని కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. పెదకూరపాడులో రేపల్లే ప్యాసింజర్, ఎక్స్‌ప్రెస్‌కు హాల్ట్ కల్పించేవిధంగా తన వంతు ప్రయత్నం చేస్తానన్నారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ గ్రామాలను స్వర్ణ గ్రామాలుగా మార్చాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నాడు అన్న ఎన్టీఆర్ బాటలో సీఎం చంద్రబాబు ప్రజల సంక్షేమం గ్రామాభివృద్ధే లక్ష్యంగా పాలన కొనసాగిస్తున్నారన్నారు. కార్యక్రమంలో జీడీసీసీ బ్యాంక్ డైరక్టర్ ఎన్‌వీవీఎస్ వర ప్రసాద్, మండల టీడీపీ అధ్యక్షులు అర్తిమళ్ల రమేష్, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి భాష్యం అంజనేయులు, మాజీ ఎపీపీలు బెల్లంకొండ రామగోపాలరావు, గల్లా బాబురావు, టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ ముంతాజ్, షేక్ అజముల్లా, డ్వామా పీడీ జోసఫ్, మండల ప్రత్యేకాధికారి ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ముందుగా అతిథులు మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అతిథులను గ్రామ సర్పంచ్ గుడిపూడి రాజు దుశ్శాలువాలతో సత్కరించారు.మండలంలోని పలు గ్రామాల్లో కూడా గ్రామ సభలు నిర్వహించారు.

అచ్చంపేట : గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం రావాలంటే పంచాయతీలు బలోపేతం కావాలని టీడీపీ మండల అధ్యక్షుడు నందిగం ఆశీర్వాదం అన్నారు. శుక్రవారం అచ్చంపేటలో జరిగిన గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ.. ఉపాధిహామీ పథకం నిధులతో గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనుల ద్వారా ద్వారా పంచాచతీలు బలోపేతం అవుతాయని అన్నారు. గ్రామ సభలలో పంచాయతీల పరిధిలో చేపట్టాల్సిన పనులను గుర్తించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఈవో సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. అచ్చంపేట, కొత్తపల్లి, కోనూరులో జరిగిన గ్రామ సభలలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పంపిణీ

మాచవరం, ఆగస్టు 23: మండలంలోని మోర్జంపాడు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థులకు ప్రగతి స్కాలర్‌షిప్‌లు శుక్రవారం అందజేశారు. ప్రముఖ బహుళజాతి పురుగుమందుల కంపెనీ బయోస్టాట్ ఇండియా లిమిటెడ్ వారు ప్రతిభ కనబరిచిన పదవ తరగతికి చెందిన 20 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 2,500 రూపాయలు చొప్పున 50 వేల రూపాయలు విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కంపెనీ రీజనల్ మేనేజర్ సిహెచ్ నాగభూషణరావు, ఎఫ్ఎంఎస్ సతీష్‌కుమార్, టిఎం సురేష్, శ్రీనివాసరావు, అశోక్, ఏరియా డిస్ట్రిబ్యూటర్ సిహెచ్ ఉమామహేశ్వరరావు, శివరామకృష్ణ, నరసింహారావు, హెచ్ఎం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పంచాయతీల బలోపేతానికి కృషి

నకరికల్లు,ఆగస్టు23: పంచాయితీలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని డీఆర్‌డీ ఏపీడీ బాలూ నాయక్ అన్నారు. శుక్రవారం నకరికల్లు మండలంలోని 17 గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ గ్రామ సభలు నిర్వహించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో చేపట్టబోయే పనులను గుర్తించటానికి గ్రామ సభలను నిర్వహించినట్లు తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నా రని తెలిపారు. సభల్లో ఎంపీడీవో బీ శ్రీనివాసరెడ్డి, తహసీల్దారు పుల్లారావు, పంచాయితీ కార్యదర్శులు,సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట

ఎరువులు అధిక ధరలకు అమ్మితే చర్యలు : ఏడీఏ

ఎఫెక్ట్



రైతులను విచారిస్తున్న ఏడీఏ రవిబాబు

శావల్యాపురం, ఆగస్టు 23: ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి ఫర్టిలైజర్ షాపుల యజమానులు ఎరువులు, పురుగుమందులను అధిక ధరలకు అమ్మితే వారిపై కఠిన చర్యలు తీసుకొంటామని వినుకొండ ఏడీఏ బోయపాటి రవిబాబు అన్నారు. శుక్రవారం ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రచురితమైన 'ఎరువుల అమ్మకాల్లో వ్యాపారుల దోపిడీ' అన్న కథనానికి స్పందించిన వ్యవసాయశాఖాధికారులు శావల్యాపురంలోని ఎరువుల దుకాణాల్లో శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. స్టాక్ రిజిస్టర్‌లు, ఎరువుల నిల్వలు, విక్రయ బిల్లులు, ధరల పట్టికలు తదితర అంశాలు పరిశీలించారు. అనంతరం గ్రామానికి చెందిన రైతులను విచారించి వివరాలు సేకరించారు. ఏడీఏ మాట్లాడుతూ మండలంలో రైతుసేవాకేంద్రాలు, గ్రోమోర్, ఫర్టిలైజర్ షాపులలో యూరియా 307టన్నులు, డీఏపీ 75టన్నులు, ఎంవోపీ 45టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 211టన్నులు, ఎస్ఎస్‌పీ 29టన్నుల ఎరువులు రైతులకందుబాటులో ఉన్నాయన్నారు. మండలంలోని రైతుసేవాకేంద్రాలకు త్వరలో అన్నిరకాల ఎరువులు రానున్నాయన్నారు. ఫర్టిలైజర్ షాపులు, సీడ్స్ షాపుల్లో విత్తనాలు, ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే రైతులు వెంటనే అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. ఎరువులు అధిక ధరలకు అమ్ముతున్నట్లు రైతుల నుంచి మరోసారి ఫిర్యాదులు వస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఆయనతో ఇన్‌చార్జి ఎంఏవో రామినేని రామారావు ఉన్నారు.

ఆలయాలూ ఊపిరి పీల్చుకుంటున్నాయి

● షిర్డీ సాయిబాబా మందిర వార్షికోత్సవంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట, ఆగస్టు 23: ఐదేళ్ల వైసీపీ పాలనలో బిక్కుబిక్కుమన్న ఆలయాలు కూడా కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఊపిరి పీల్చుకుంటున్నాయని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు శుక్రవారం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఆలయాల్లో ఆధ్యాత్మిక వాతావరణానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా, సౌకర్యాలు పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. స్థానిక ఎన్టీఆర్ కాలనీలో షిర్డీ సాయినాథుని మందిరంలో సహస్ర కలశాభిషేకం నయనానందకరంగా సాగింది. ఆలయ 6వ వార్షికోత్సవంలో భాగంగా కలశాలతో స్వామికి అభిషేకం వైభవంగా నిర్వహించారు. పూజల్లో ప్రత్తిపాటి ముఖ్యఅతిథిగా పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయకమిటీ చైర్మన్ సీహెచ్ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

టూటౌన్ సీఐగా హైమారావు బాధ్యతల స్వీకరణ

నరసరావుపేట లీగల్, ఆగస్టు 23: టూటౌన్ సీఐగా ఎం హైమారావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు ఇప్పటివరకు ఆయన గుంటూరు రేంజ్ వీఆర్‌లో ఉన్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నతాధికారుల సూచనల మేరకు రెండో పట్టణ పరిధిలో శాంతి భద్రత పరిరక్షణకు ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి సంఘ వ్యతిరేక శక్తుల అణచివేతకు కృషి చేస్తానన్నారు.

పర్యావరణ పరిరక్షణపై అవగాహన సదస్సు

చిలకలూరిపేట, ఆగస్టు 23: స్థానిక సాదినేని చౌదరయ్య స్కూల్లో శుక్రవారం పర్యావరణ పరిరక్షణపై అవగాహన సదస్సును నిర్వహించారు ఈ సదస్సులో విశ్రాంత అధ్యాపకులు రోటరీ క్లబ్ సీనియర్ సభ్యులు దండా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు మొక్కలు నాటడంపై శ్రద్ధ చూపాలని కోరా రు. ప్రతి విద్యార్థి ఒక మొక్కను తప్పనిసరిగా నాటి సంరక్షించాలని కోరారు. భావితరాలకు కాలుష్యం లేని వాతావరణాన్ని కల్పించాలని చెప్పారు. పేద విద్యార్థుల చదువుల కోసం రూ.10వేలు ఆర్థిక సాయాన్ని ఈ సందర్భంగా ప్రకటించారు.

సత్తెనపల్లి పురపాలక సంఘం

హెచ్చరిక

ఆర్.ఓ.సి.నెం. 466/2024/జి1 తేది : 23-08-2024

ప్రజలకు తెలియచేయడము ఏమనగా ఈ క్రింది జాబితాలో పొందుపరచిన స్థలము / ప్లాట్లు ఎటువంటి అనుమతులూ లేకుండా అనధికారముగా లే అవుట్లు వేసి ఉన్నారు.

క్ర. సం.	అనధికార లే అవుట్ పేరు	విస్తీర్ణము (ఎకరాలలో)	సర్వే నెంబరు	గ్రామము	మండలము
1	సాయి బృందావనం	3.14	246	వడ్డవల్లి	సత్తెనపల్లి
2	గుంటూరు శ్రీనివాసరావు	3.25	131	వడ్డవల్లి	సత్తెనపల్లి
3	ఎలినేడి వెంకటేశ్వరరావు	1.20	108	వడ్డవల్లి	సత్తెనపల్లి
4	ఎక్కల సత్యనారాయణ	4.74	127,128	వడ్డవల్లి	సత్తెనపల్లి
5	శీలం ఏడుకొండలు	1.80	241/B	వడ్డవల్లి	సత్తెనపల్లి
6	విక్రమ సౌజన్య	1.0	239/A1	వడ్డవల్లి	సత్తెనపల్లి
7	రఘురాంనగర్ ఎక్స్టెంషన్ ఏరియా	1.66	123	వడ్డవల్లి	సత్తెనపల్లి
8	రఘురాంనగర్ ఎక్స్టెంషన్ ఏరియా	5.5	125	వడ్డవల్లి	సత్తెనపల్లి
9	రఘురాంనగర్ ఎక్స్టెంషన్ ఏరియా	1.92	126	వడ్డవల్లి	సత్తెనపల్లి
10	కావటి రామాంజనేయులు మరియు ఇతరులు	8.56	106(PART) 107(PART) 108(PART) 131(PART)	సత్తెనపల్లి	సత్తెనపల్లి
11	నల్లబోతుల రామారావు	1.80	289	వడ్డవల్లి	సత్తెనపల్లి
12	సయ్యద్ సైదా	2.0	292	వడ్డవల్లి	సత్తెనపల్లి
13	పోలం వెంకటేశ్వరరెడ్డి	2.0	293	వడ్డవల్లి	సత్తెనపల్లి
14	వల్లెపు బాలయ్య	2.0	293	వడ్డవల్లి	సత్తెనపల్లి
15	కొమ్మారెడ్డి వెంకటేశ్వర్లు మరియు ఇతరులు	4.75	105	సత్తెనపల్లి	సత్తెనపల్లి
16	భారతి సిమెంట్ దగ్గర అచ్చంపేట రోడ్డు	1.37	80-A	సత్తెనపల్లి	సత్తెనపల్లి
17	ఈద్గా వెనుక భాగం	3.25	132	సత్తెనపల్లి	సత్తెనపల్లి
18	వెన్నాదేవి వాగు దగ్గర	2.19	131	సత్తెనపల్లి	సత్తెనపల్లి
19	అరబిక్ స్కూల్ దగ్గర నిర్మల నగర్	3.49	77	సత్తెనపల్లి	సత్తెనపల్లి
20	అరబిక్ స్కూల్ దగ్గర నిర్మల నగర్	2.22	85	సత్తెనపల్లి	సత్తెనపల్లి
21	దరువూరి నాగేశ్వరరావు	6.50	362-3, 365-1C, 2A	సత్తెనపల్లి	సత్తెనపల్లి
22	అబ్బూరు రోడ్డు	1.5	45	సత్తెనపల్లి	సత్తెనపల్లి
23	అబ్బూరురోడ్డు	2.0	40	సత్తెనపల్లి	సత్తెనపల్లి
24	అబ్బూరు రోడ్డు	7.8	46,47	సత్తెనపల్లి	సత్తెనపల్లి
25	అచ్చంపేట రోడ్డు	3.5	23,26	సత్తెనపల్లి	సత్తెనపల్లి
26	అబ్బూర్ రోడ్డు	1.5	37	సత్తెనపల్లి	సత్తెనపల్లి
27	అచ్చంపేట రోడ్డు	7.9	13,14	సత్తెనపల్లి	సత్తెనపల్లి
28	అచ్చంపేట రోడ్డు	2.5	65	సత్తెనపల్లి	సత్తెనపల్లి
29	అచ్చంపేట రోడ్డు	3.0	73,74	సత్తెనపల్లి	సత్తెనపల్లి
30	అచ్చంపేట రోడ్డు	1.5	222	సత్తెనపల్లి	సత్తెనపల్లి
31	అచ్చంపేట రోడ్డు	1.0	230	సత్తెనపల్లి	సత్తెనపల్లి
32	అచ్చంపేట రోడ్డు	1.63	40	సత్తెనపల్లి	సత్తెనపల్లి
33	అబ్బూరు రోడ్డు	1.5	231	సత్తెనపల్లి	సత్తెనపల్లి
34	భాస్కర్ రెడ్డి నగర్	3.96	267పార్ట్	సత్తెనపల్లి	సత్తెనపల్లి
35	కొండ్రుగడ్డ రంగారావు	5.80	145ఎ1, 175/1E	సత్తెనపల్లి	సత్తెనపల్లి
36	NRT రోడ్డు పడమర వైపు	0.75	152-1B3	సత్తెనపల్లి	సత్తెనపల్లి
37	కామేశ్వరరావు	5.0	146-1	సత్తెనపల్లి	సత్తెనపల్లి
38	శ్రీనిధి లేఔట్	3.6	338-1A	సత్తెనపల్లి	సత్తెనపల్లి
39	నందిగం డొంకరోడ్డు	4.97	316పార్ట్	సత్తెనపల్లి	సత్తెనపల్లి
40	పిడుగురాళ్ళ రోడ్డు	7.0	142,143, 144	సత్తెనపల్లి	సత్తెనపల్లి

కావున పైన తెలిపిన లే అవుట్లు నందు స్థలము లేక ప్లాట్లు కొనుగోలు చేయుట చట్ట విరుద్ధము మరియు ప్లాట్లకు అమ్మకము, కొనుగోలుకు వీలు లేకుండా రిజిస్ట్రేషన్లు చేయబడవు మరియు ఎటువంటి భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేయబడవు. మౌలిక వసతులు అనగా రోడ్డు, కరెంటు, నీరు, డ్రైనేజి సదుపాయాలు కల్పించబడవు. దీనిని గమనించవలసినదిగా విజ్ఞప్తి

గమనిక : అనధికారముగా లేఔట్ వేసి మరియు అమ్మకాలు చేయుచున్న స్థల యజమానుల లేదా డెవలపర్స్ పైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి.

సం/- **కమీషనరు,** సత్తెనపల్లి పురపాలక సంఘం

రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడపాలన్నదే చంద్రబాబు, పవన్‌ల లక్ష్యం

● గ్రామ సభలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు



నాదెండ్ల గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పుల్లారావు

నాదెండ్ల, ఆగస్టు 23 : వైసీపీ హయాంలో గాడితప్పిన రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌లు శ్రమిస్తున్నారని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. నాదెండ్ల గ్రామంలో శుక్రవారం ఉపాధిహామీ పనుల ఆమోదం కోసం నిర్వహించిన గ్రామసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుల్లారావు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో స్థానిక సంస్థలను నిర్వీర్యం చేశారన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థకు వచ్చిన రూ.13వేల కోట్లను బ్లీచింగు, పారిశుధ్యానికి కూడా లేకుండా నిధులను దారి మళ్లించారన్నారు. గ్రామస్వరాజ్యం తీసుకురావాలనే మంచి ఆలోచనతో ప్రభుత్వం ప్రజల ఆమోదం కోసం గ్రామసభలు నిర్వహిస్తున్నామన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే పవన్‌కల్యాణ్ కృషితో పంచాయతీలు, మున్సిపాటీలకు 1,490కోట్లను విడుదల చేశారన్నారు. ఉపాధి హామీ పనులకు మండలానికి రూ.2.33కోట్లు మంజూరు కాగా నాదెండ్లకు రూ.55లక్షలు మంజూరయ్యాయన్నారు. నియోజకవర్గానికి రూ.100కోట్లు నిధులు ఇవ్వాలని ప్రతిపాదనలు పంపామని, ఆ నిధులు మంజూరైతే అన్ని గ్రామాలకు రహదారి, డ్రైయినేజి, డొంకరోడ్ల సమస్య పరిష్కారమవుతుందన్నారు.

మండుటెండలో పనిచేసేవారిని డబ్బులు అడుగుతారా..?

మండటెండలో పనిచేసే వారిని డబ్బులు అడగడమేమిటని ఎమ్మెల్యే పుల్లారావు ప్రశ్నించారు. గ్రామసభలో పాల్గొన్న పుల్లారావుకు గ్రామానికి చెందిన పలువురు రైతులు ఉపాధిహామీ, తహసీల్దార్ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతిపై ఫిర్యాదు చేశారు. జాబ్‌కార్డు ఇవ్వాలంటే కంప్యూటర్ ఆపరేటర్ రూ.200 అడుగుతున్నాడని, తహసీల్దార్ కార్యాలయంలో డబ్బులు లేనిదే పనికావడం లేదని, సర్వే సర్టిఫికెట్ ఇవ్వాలంటే గ్రామసర్వేయర్ రూ.15వేలు అడిగాడని ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో అక్కడే ఉన్న సిబ్బందిపై పుల్లారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ తలతోటి రాణి, సర్పంచ్ మొగిలి నాగలక్ష్మి, ప్రత్యేకఅధికారి సంజీవరావు, ఎంపీడీవో జాకీర్‌హుస్సేన్, కార్యదర్శి మారుతిబాబు, టీడీపీ, జనసేన నాయకులు షేక్ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దడమే లక్ష్యం

● మండల ప్రత్యేకాధికారి సుబ్రహ్మణ్యం

యడ్లపాడు, ఆగస్టు 23: ప్రతి పంచాయతీని స్వర్ణ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని మండల ప్రత్యేకాధికారి పి.బాల సుబ్రమణ్యం తెలిపారు. 2024-25 సంవత్సరానికి సంబంధించి ఉపాధి హామీ పథకం కింద చేపట్టవలసిన పనుల గుర్తించేందుకు శుక్రవారం మండలంలోని 18 గ్రామపంచాయతీల్లో నిర్వహించిన గ్రామసభలు విజయవంతమయ్యాయి. యడ్లపాడు, ఉన్నవ గ్రామాల్లో జరిగిన గ్రామసభల్లో పాల్గొన్న ప్రత్యేకాధికారి మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నదన్నారు. మండలంలోని 18 గ్రామపంచాయతీల పరిధిలో రూ.3.60కోట్ల ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్ల నిర్మాణానికి గ్రామసభల్లో ఆమోదం పొందారన్నారు. అలాగే 2024-25 ఏడాదిలో రూ.4.56కోట్ల ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులతో 296 పనులను కూడా గ్రామసభల్లో ఆమోదించారన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ ఝాన్సీ దయాసాగర్, ఎంపీడీవో వై హనుమారెడ్డి, తహసీల్దార్ విజయశ్రీ, ఈవోపీఆర్డీ వరూధిని, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీటీసీలు, సర్పంచులు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీల అభివృద్ధికి ఉపాధి నిధులు

● గ్రామ సభల్లో ఉపాధి పనుల నిర్వహణపై చర్చ



హసన్నాయునిపాలెం గ్రామసభలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు

వినుకొండటౌన్, ఆగస్టు 23: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన గ్రామసభలను ఇన్‌చార్జి ఎంపీడీవో వీరభద్రాచారి ఆధ్వర్యంలో 26 గ్రామ పంచాయతీల్లో శుక్రవారం నిర్వహించారు. గ్రామసభల్లో ప్రధానంగా ఉపాధి హామీ పనుల నిర్వహణపై సభల్లో చర్చించారు. 2024-2025 సంవత్సరానికి అవసరమైన పనులను గుర్తించి సభల్లో తీర్మానించారు. మండలంలోని కొప్పుకొండ గ్రామంలో సచివాలయంలో సర్పంచి తాళ్లూరి గురుమూర్తితో పాటు మరో ఇద్దరు వార్డు మెంబర్లు, గ్రామస్థుల సమక్షంలో ఉపాధిహామీ టెక్నికల్ అసిస్టెంట్ నాగార్జున గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో ఉపాధిహామీ పనుల నిర్వహణకు ఫీల్డు అసిస్టెంట్ లేరని, గ్రామానికి ముందు ఫీల్డు అసిస్టెంట్ నియమించాలని కోరారు. హసన్నాయునిపాలెంలో ఇన్‌చార్జి సర్పంచి కూచిపూడి మంగమ్మ ఆధ్వర్యంలో ఎంపీడీవో గ్రామసభను ఏర్పాటు చేశారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు పాల్గొన్నారు. గ్రామమాభివృద్ధి, ఉపాధిహామీ పనులపై అధికారులతో చర్చించారు.

శావల్యాపురం మండలంలో..

శావల్యాపురం, ఆగస్టు 23: దేశానికే పట్టుగొమ్మలైన గ్రామాల అభివృద్ధిలో ఉపాధిహామీ పథకం కీలకపాత్ర పోషిస్తుందని ఎంపీడీవో పేరుమీన సీతారామయ్య అన్నారు. స్వర్ణ గ్రామపంచాయతీ కార్యక్రమంలో భాగంగా మండలంలోని 15 గ్రామపంచాయతీల్లో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామసభలను నిర్వహించారు. శావల్యాపురంలో ఎంపీడీవో సీతారామయ్య, ఎఫ్ఏసీ తహసీల్దార్ వెంకటనాగరాజు, ఏపీవో రామారావు, వేల్పూరులో డీఎల్‌డీవో వెంకటరెడ్డి, మిగతా గ్రామాల్లో వివిధ శాఖల అధికారులు పాల్గొని గ్రామసభలు నిర్వహించారు. శావల్యాపురంలో గ్రామసభపై ప్రజలకు సమాచారం ఇవ్వలేదని, సభావేదికపై ఇన్‌చార్జి సర్పంచ్ చెన్నమ్మకు బదులు ఆమె భర్త ఏసురాజును ఎలా కూర్చోబెట్టారని గ్రామనాయకులు అధికారులను ప్రశ్నించారు. వేల్పూరు పంచాయతీ పరిధిలోని వెలమావారిపాలెంలో మౌలిక వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రత్యేకాధికారి వెంకటరెడ్డికి గ్రామనాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. మతుకుమల్లిలో తాగునీటి పథకం పనిచేయడం లేదని, ఊరచెరువులో ఆక్రమణలను తొలగించి మరమ్మతులు నిర్వహించాలని, మాజీ సర్పంచ్ హనుమంతరావు అధికారులకు వినతిపత్రాన్ని అందజేశారు.

ఈపూరు మండలంలో..

ఈపూరు, ఆగస్టు 23: గ్రామ పంచాయతీలను అభివృద్ధి పరిచేందుకు ఉపాధిహామీ పథకం నిధులను సద్వినియోగం చేసుకోవాలని దీనికోసం ప్రణాళికలు రూపొందించుకోవాలని మండలప్రత్యేక అధికారి, జిల్లా ఉద్యానశాఖాధికారి రమణారెడ్డి అన్నారు. మండలంలోని 18 పంచాయతీల్లో శుక్రవారం ఉపాధిహామీ పథకం గ్రామ సభలు నిర్వహించారు. పంచాయతీల్లో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం కోసం రూ1.92 కోట్లు అంచనాలను తయారు చేశామన్నారు. ఆయా గ్రామ సభల్లో ఎంపీడీవో ఏవీ రంగనాయకులు, ఏపీవో లక్ష్మణరావు, సర్పంచులు, సెక్రటరీలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలపై హత్యాచారాలు ఆందోళనకరం

● ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి : ఆవాజ్ కార్యదర్శి చిష్తి

చిలకలూరిపేట, ఆగస్టు 23: దేశంలో స్త్రీలపై ఘోరమైన హత్యాచారాలు జరగడం ఆందోళనకరమని, మహిళల భద్రతకు ప్రభుత్వాలు కఠిన చట్టాలు తీసుకురావటంతో పాటు పక్కాగా అమలు చేయాలని ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి చిష్తి శుక్రవారం అన్నారు. కోల్‌కతాలో జూనియర్ వైద్యురాలి హత్యాచారాన్ని ఖండిస్తూ స్థానిక కళామందిర్ సెంటర్లోని మసీదు వద్ద ఆవాజ్ చిలకలూరిపేట కమిటీ ఆధ్వర్యంలో మానవహారంగా ఏర్పడి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆవాజ్ పల్నాడు జిల్లా కార్యదర్శి షేక్ ఫైరోజ్, హుదా సొసైటీ అధ్యక్షుడు అబ్బాస్ ఖాన్, సీపీఎం పట్టణ కమిటీ కార్యదర్శి పేరుబోయిన వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు కాళిదాసు, ముస్లిం మతపెద్దలు, పాల్గొన్నారు.

రూ.100 కోట్ల రుణాలు మంజూరు లక్ష్యం

● విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్

నరసరావుపేట లీగల్, ఆగస్టు 23: రానున్న ఐదు సంవత్సరాల కాలంలో నరసరావుపేటలో రూ.100 కోట్ల రుణాలు మంజూరు చేయడం లక్ష్యంగా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు బ్యాంకు చైర్మన్ రాఘవేంద్రరావు శుక్రవారం తెలిపారు పట్ట ణంలోని అరండలిపేటలో 52వ బ్రాంచ్‌ను ఈనెల 25న ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. సమావేశంలో ముఖ్య కార్యనిర్వహణ అధికారి నరసింహమూర్తి బ్యాంక్ డైరెక్టర్ కోటేశ్వరరావు విజయవాడ జోనల్ మేనేజర్ సుబ్రహ్మణ్యం నర్సారావుపేట బ్రాంచ్ మేనేజర్ బంగారుబాబు తదితరులు పాల్గొన్నారు

తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో నేషనల్ స్పేస్‌డే

జొన్నలగడ్డ (నరసరావుపేట రూరల్), ఆగస్టు 23: స్థానిక తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం నేషనల్ స్పేస్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైవీ నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రయాన్-3 రాకెట్ ప్రయోగం విజయవంతం ద్వారా ప్రపంచంలో సాంకేతికంగా అభివృద్ధి చెందిన అమెరికా, రష్యా, చైనా, జపాన్ తదితర దేశాల సరసన మన భారత దేశాన్ని నిలిపి భారతీయుల గొప్పతనాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన ఇస్రో శాస్త్రవేత్తల కఠోశ శ్రమ, కృషి ఎంతో అభినందనీయమని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ & కరస్పాండెంట్ రావెల సత్యనారాయణ, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

సబ్ జూనియర్ ఖో - ఖో జిల్లా జట్ల ఎంపికలు

నరసరావుపేట రూరల్, ఆగస్టు 23: మండలంలోని లింగంగుంట్ల గ్రామంలో గల శంకర భారతిపురం హైస్కూలులో సెప్టెంబరు 1వ తేది ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి ఉమ్మడి గుంటూరు జిల్లా సబ్ జూనియర్ బాలబాలికల ఖో - ఖో జట్ల ఎంపికలు జరుగుతాయని గుంటూరు జిల్లా ఖోఖో అసోసియేషన్ కార్యదర్శి చింతా పుల్లయ్య తెలిపారు. శంకరబారతి పురంలో నిర్వహించనున్న ఎంపిక అయిన క్రీడాకారులు సెప్టెంబరులో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నారన్నారు. ఎంపికల్లో పాల్గొనే విద్యార్థుల వయస్సు 1- 10- 2010న గాని ఆతర్వాత పుట్టిన వారై ఉండాలన్నారు. వయస్సు, ఎత్తు, బరువు, కలపి మొత్తం 215 పాయింట్లకు మించి ఉండరాదన్నారు. పూర్తి వివరాలకు 9949533234 నంబర్లో సంప్రదించాలని తెలిపారు.

కన్యకాపరమేశ్వరీ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

రొంపిచర్ల, ఆగస్టు 23: రొంపిచర్లలో ఉన్న వాసవీ కన్యకా పరమేశ్వరీదేవి అమ్మవారి దేవస్థానంలో శ్రావణమాసం సందర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి పంచామృత అభిషేకం చేశారు. చౌడేశ్వరీదేవి, విప్పర్లలోని వల్లభేశ్వర స్వామి, వడ్లమూడివారి పాలెంలోని నీలకంఠేశ్వర స్వామి, సంతగుడిపాడు, గోగులపాడు గ్రామాల్లోని వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. విశేష అలంకరణ చేశారు.

ఘనంగా టంగుటూరి జయంతి వేడుకలు



ప్రకాశం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న డీఆర్వో వినాయకం, ఇతర అధికారులు

నరసరావుపేట కల్చరల్, ఆగస్టు, 23. కలెక్టర్ ఆదేశాల మేరకు క్రీడా ప్రాధికార సంస్థ, బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్తంగా శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. డీఆర్వో వినాయకం ప్రకాశం పంతులు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి శివ నాగేశ్వరరావు, క్రీడాభివృద్ధి అధికారి జి.సురేష్, బాస్కెట్ బాల్ కోచ్ సీహెచ్. శ్రీనివాసరావు, అథ్లెటిక్స్ కోచ్ ఎం సైదారావు కలెక్టర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నరసరావుపేట టౌన్, ఆగస్టు 23 : పట్టణంలో నియోజవర్గ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రకాష్‌నగర్‌లో టంగుటూరి జయంతి శుక్రవారం నిర్వహించారు. ప్రకాశం పంతులు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ముత్తనపల్లి శివకృష్ణప్రసాద్, కొప్పరపు పురుషోత్తం, కోట సాంబశివరావు, ఫణి రాజకుమార్, మధుసూదన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బెల్లంకొండ శత జయంతి సదస్సు రేపు

నరసరావుపేట కల్చరల్. ఆగస్టు, 23. కేంద్రసాహిత్య అకాడమి పల్నాడు కళాక్షేత్రం సంయుక్త నిర్వహణలో ఈ నెల 25 ఆదివారం పట్టణంలోని స్థానిక భువనచంద్ర టౌన్ హాల్లో ప్రముఖ కవి బెల్లంకొండ రామదాసు శత జయంతి సదస్సు జరగనుంది. కార్యక్రమంలో బెల్లంకొండ రామదాసు సాహిత్యంపై పలువురు పత్రాలు సమర్పించనున్నారు. ఈ సదస్సుకు అకాడమి తెలుగు సలహాసంఘం కన్వీనర్ సి.మృణాలిని, రచయిత రెంటాల జయదేవ్ తదితరులు పాల్గొననున్నారు.

రైల్లో గుర్తు తెలియని మృతదేహం

నరసరావుపేట లీగల్, ఆగస్టు 23: స్థానిక రైల్వేస్టేషన్లో శుక్రవారం మధ్యాహ్నం ఒంటిగంట 20 నిమిషాల సమయంలో పట్టణంలో ఆగిన ధర్మవరం ఎక్స్‌ప్రెస్‌లో బ్రేక్ వ్యాన్‌లో గుర్తు తెలియని వ్యక్తి మృత దేహం ఉన్నట్లు నరసరావుపేట రైల్వే ఎస్ఐ టి.సుబ్బారావు తెలిపారు. ఆ వ్యక్తి అనారోగ్యం వల్ల చనిపోయినట్లు ఆయన తెలిపారు. మృతుడికి సుమారు 40 సంవత్సరాల వయసు ఉన్నట్లు.. నీలం రంగు నిండు చేతుల చొక్కా, బ్లూ కలర్ కాటన్ ప్యాంటు ధరించి ఉన్నట్లు చెప్పారు. అతడి కుడి చేతి పైన పచ్చబొట్టు ఉందన్నారు వివరాలు తెలిసిన వారు నరసరావుపేట రైల్వే పోలీస్‌స్టేషన్లో సంప్రదించాలని కోరారు.

అనారోగ్యంతో తూబాడు వీఆర్వో మృతి

నాదెండ్ల, ఆగస్టు 23 : మండలంలోని తూబాడు వీఆర్వోగా పనిచేస్తున్న విప్పర్ల కోటేశ్వరరావు(50) అనారోగ్యంతో మృతి చెందాడు. కొంత కాలంగా లివర్ సంబంధిత సమస్యలతో బాధపడుతున్నాడు. సమస్య తీవ్రం కావడంతో చికిత్స పొందుతూ శుక్రవారం సాయంత్రం మృతి చెందాడు. ఆయన స్వగ్రామం యడ్లపాడు మండలంలోని సొలస. అతని మృతిపట్ల తహసీల్దార్ ఏవీ రమణతోపాటు కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలు సంతాపం తెలియచేశారు.

ఐదుగురు జూదరుల అరెస్టు

యడ్లపాడు, ఆగస్టు 23: మండలంలోని కారుచోలలో పేకాడుతున్న ఐదుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గ్రామంలో పేకాడుతున్నారన్న సమాచారంతో ఎస్ఐ బాలకృష్ణ ఆధ్వర్యంలో జూదస్థావరంపై శుక్రవారం సాయంత్రం దాడులు నిర్వహించారు. పేకాడుతున్న వారి నుంచి రూ.3,610 నగదును స్వాధీనం చేసుకున్నారు.

గ్రామాభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కృషి

● ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు



గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చదలవాడ అరవింద్‌బాబు

రొంపిచర్ల, ఆగస్టు 23 గ్రామాభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు తెలిపారు. రొంపిచర్ల మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభ కార్యక్రమంలో శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2005వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. ప్రతి ఇంటికి మంచినీరు, కరెంటు, గ్యాస్ పొయ్యి ఇవ్వటం సభల ముఖ్య ఉద్దేశం అన్నారు. గత ప్రభుత్వంలో అభివృద్ధి జరగలేదని పేర్కొన్నారు. గ్రామసభల ద్వారా చేపట్టాల్సిన పనులను ఎంపిక చేసి వాటిని అమలు పరుస్తామన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ఉపాధి పనులను సక్రమంగా అమలుపరచలేదన్నారు. పనులను కల్పించడంలో విఫలమయ్యారని తెలిపారు. ప్రస్తుతం ప్రతి ఒక్కరికి పని కల్పించే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ నిర్మల, ఎంపీడీవో మ్యాథ్యూబాబు, జట్పీటీసీ ఓబులరెడ్డి, సర్పంచి జయమ్మ, పులుకూరి జగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.

ఖబరస్తాన్ అభివృద్ధి చేసి అందించే భాధ్యత తీసుకుంటా

నరసరావుపేట టౌన్, ఆగస్టు 23 : నరసరావుపేట ఖబరస్తాన్ అభివృద్ధి చేసి అందించే బాధ్యత తాను తీసుకుంటామని ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు అన్నారు. శుక్రవారం అధికారులతో కలిసి ఖబరస్తాన్ పరిశీలించారు. అక్కడి సమస్యల్ని స్థానికులను అడిగి తెలుసుకున్నారు. గత పాలకులు ఖబరస్తాన్ అభివృద్ధిని గాలికి వదిలేశారని అన్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధికి కట్టుబడి ఉందని, త్వరలో అభివృద్ధి పనులు చేస్తామన్నారు. కార్యక్రమంలో టీడీపీ శ్రేణులు, ముస్లిం మైనారిటీలు పాల్గొన్నారు.

గ్రామ స్వరాజ్యం దిశగా ప్రభుత్వం కృషి

● జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ జిలాని

పమిడిపాడు (నరసరావుపేట రూరల్), ఆగస్టు 23: గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ జిలాని తెలిపారు. ఉపాధిహామీ పథకం గ్రామసభలు శుక్రవారం మండలంలోని అన్ని గ్రామాల్లో నిర్వహించారు. పమిడిపాడులో నిర్వహించిన గ్రామసభలో సయ్యద్ జిలాని పాల్గొన్నారు.

ఎత్తిపోతల పథకానికి మరమ్మతులు నిర్వహించాలి

● ఏపీ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి రాము



చీకటీగలపాలెం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు

వినుకొండ, ఆగస్టు 23: మండలంలోని చీకటీగలపాలెం, శివాపురం ఎత్తి పోతల పథకానికి మరమ్మతులు నిర్వహించి ఐదువేల ఎకరాలకు సాగునీరు అందించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సాగర్ ఆయకట్టు చివరి భూములకు నీరందకపోవడంతో మండలంలోని చీకటీగలపాలెం రైతులతో కలిసి శుక్రవారం గ్రామంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ శివాపురం ఎత్తిపోతల పథకం మరమ్మతులు వెంటనే చేపట్టాలని, భారతాపురం, శివాపురం, పానకాలపాలెం, శ్రీరామ్‌నగర్, తిమ్మాయిపాలెం, చీకటీగలపాలెం పంచాయతీల పరిధిలోని సుమారు 5వేల ఎకరాల సాగుభూములు బీడు భూములుగా మారకుండా ప్రభుత్వం చూడాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పిన్నెబోయిన వెంకటేశ్వర్లు, కనాల అంజిరెడ్డి, కమతం వెంకటేశ్వరెడ్డి, ములకా పెద్ద యలమందారెడ్డి, ఆళ్ల నాగిరెడ్డి, పాపిరెడ్డి, కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన జనరేట్ యువర్ బిజినెస్ ప్రోగాం

నరసరావుపేట కల్చరల్, ఆగస్టు, 23. ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణా కార్యక్రమం జనరేట్ యువర్ బిజినెస్ ప్రోగ్రాం శుక్రవారం ముగిసింది. చివరి రోజు పాల్గొన్న లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ కేఎస్ రాంప్రసాద్ బ్యాంకింగ్ రంగానికి సంబంధించిన విషయాలపై అవగాహన కల్పించారు. వ్యాపారం ప్రారంభించాలనుకున్న యువతీ, యువకులు బ్యాంకు రుణాలు పొందుటకు సమర్పించవలసిన ధ్రువపత్రాలు, నమోదు చేసుకోవలసిన వివరాల గురించి, వ్యాపారం ప్రారంభించినపుడు ఎదురయ్యే సమస్యలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కొండా సంజీవరావు, కాలేజ్ ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, ప్రెసిడెంట్ రామ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్

CUB TRUST AND EXCELLENCE SINCE 1904

క్రెడిట్ రికవరీ మరియు మేనేజిమెంట్ శాఖ
పరిపాలనా కార్యాలయము : నం. 24-B, గాంధీనగర్,
కుంభకోణం - 612001. ఇ-మెయిల్ ID: crmd@cityunionbank.in
ఫోన్ : 0435-2432322, ఫ్యాక్స్ : 0435-2431746

SARFAESI చట్టం 2002 క్రింద టెండరు - సహిత - వేలం అమ్మకం ప్రకటన

రుణగ్రహీతలు/హామీదారులు: నం.1) శ్రీ కిషోర్ బాబు కోట, తండ్రి మునలయ్య, నం.5-133/1, పసుమర్రు (రూరల్), పసుమర్రు (గుంటూరు), ఆంధ్రప్రదేశ్-522616. నం.2) శ్రీమతి కె. గీత మాధురి, భర్త కె. కిషోర్ బాబు, నం.5-133/1, పసుమర్రు (రూరల్), పసుమర్రు (గుంటూరు), **ఆంధ్రప్రదేశ్-522616** వారి నుండి **05.07.2024** నుండి ఛార్జ్ చేయబడే తదుపరి వడ్డీ మరియు బ్యాంకుకు ఇతర బకాయి, ఇతర ఖర్చులతో కలుపుకొని **04.07.2024** నాటికి మొత్తము **రూ.12,94,788/-** (రూపాయలు పన్నెండు లక్షల తొంభై నాలుగు వేల ఏడు వందల ఎనభై ఎనిమిది మాత్రమే) రాబట్టుకొనుటకు SARFAESI చట్టం 2002 క్రింద సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూలు 8(6) & 9 క్రింద **సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్**కు తనఖాపెట్టిన దిగువ ఆస్తి / ఆస్తులు బ్యాంక్ అధీకృత అధికారిచే టెండరు-సహిత-బహిరంగ వేలంలో విక్రయించబడును.

మా బ్యాంక్‌కు తనఖా పెట్టబడిన స్థిరాస్తి
(శ్రీ కిషోర్ బాబు కోట తండ్రి మునలయ్యకు చెందిన ఆస్తి)

నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట సబ్‌రిజిస్ట్రేషన్ జిల్లా, పసుమర్రు గ్రామంలోని డోర్ నం.5-133 సమీపాన, ప్లాట్ డి.నం.387/ఎ లోని 387.2 చ.గజాల విస్తీర్ణంగల ప్రస్తుతమున్న ఇంటి ఆస్తి మరియు అందులో నెలకొల్పబోయేవి మరియు సరిహద్దులు : తూర్పు : గొట్టిపాటి రోశయ్య సైట్, దక్షిణం : బజారు, పశ్చిమం : పంచాయతీ నీటి ట్యాంకులు, ఖాళీ భూమి, ఉత్తరం : బజారు.

రిజర్వు ధర: రూ.17,00,000/-
(రూపాయలు పదిహేడు లక్షలు మాత్రమే)

వేలం వివరాలు

టెండరు-సహిత-వేలం అమ్మకం తేది :	ప్రదేశం
27-09-2024	సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, చిలకలూరిపేట శాఖ, 7-376/1, గాంధీపేట్ట, ఎన్.ఆర్.టి. సెంటర్, చిలకలూరిపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522616 టెలిఫోన్ నం. 08647-257444, సెల్ నం. 9398314148

టెండరు-సహిత-వేలం అమ్మకం నియమ నిబంధనలు :
1. కాగోరు బిడ్డర్లు వేలంలో స్వయంగా పాల్గొనవలెను మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అందుకు సంబంధించి అతని/ఆమె కొరకే అతను/ఆమె బిడ్డింగ్ వేస్తున్నట్లు వ్రాతపూర్వక ప్రకటన ఇవవలసి ఉంటుంది. 2. కాగోరు బిడ్డర్లు ది **మేనేజర్, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, చిలకలూరిపేట శాఖ, 7-376/1, గాంధీపేట్ట, ఎన్.ఆర్.టి. సెంటర్, చిలకలూరిపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522616** వారి నుండి టెండరు ఫారాలను పొందవచ్చును. 3. కాగోరు బిడ్డర్లు వారి బిడ్లను "**సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్**" పేరున తీసిన రిజర్వు ధరలో 10 శాతం బయానా సొమ్ము డిమాండ్ డ్రాఫ్ట్ / పే ఆర్డర్ రూపంలో ఉన్నదానితోపాటుగా ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన **మ.12.00 గం.కు లేదా అలోగా అధీకృత అధికారి, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్** వారి చిరునామాకు సీలు ఎన్వలప్‌లో నిర్దిష్టపరిచిన టెండరు ఫారంలో మాత్రమే వారి బిడ్లను దాఖలు చేయవలెను. 4. ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరాల కొరకు కాగోరు కొనుగోలుదారు **టెలిఫోన్ నం. 08647-257444, సెల్ నం. 9398314148**ను సంప్రదించవచ్చును. 5. ఆస్తి / ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా", "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "ఏది ఎక్కడ ఉంటే అదే" ప్రాతిపదికన విక్రయించబడతాయి. 6. ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన **మ.01.00 గం.కు** కాగోరు బిడ్డర్ల సమక్షంలో సీల్ టెండర్లు తెరవబడతాయి. అమ్మకం సాధారణంగా ముగింపు టెండర్ల రూపంలోనే ఉంటుంది. అధీకృత అధికారి అతని విచక్షణ మేరకు టెండరు ప్రక్రియ ముగింపు సమయంలో సేకరించబడిన దానికన్నా అత్యధిక బిడ్‌ను కోట్ చేయుటకు ఆసక్తి వ్యక్తం చేసిన బిడ్డర్ల మధ్య బహిరంగ వేలం నిర్వహించవచ్చును మరియు అటువంటి సందర్భంలో అత్యధిక బిడ్ వేసిన వ్యక్తికే అమ్మకం సంక్రమిస్తుంది. అయితే అమ్మకం సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ నిర్ధారణకు లోబడి ఉంటుంది. 7. గెలుపొందిన బిడ్డరు అమ్మకం పూర్తయిన **వెంటనే** అమ్మకం మొత్తంలో **25%** (**చెల్లించిన బయానా కలిపి**) చెల్లించాలి మరియు మిగిలిన **75%** మొత్తమును అమ్మకం నిర్ధారణ తేదీ నుండి **15 రోజులలోగా** చెల్లించాలి. లేనిచో ముందుగా డిపాజిట్ చేసిన **25%** మొత్తం స్వాధీనం చేసుకోబడుతుంది. 8. ఇందులో నిర్దిష్టపరచిన కాలపరిమితిలోగా మొత్తం అమ్మకం ప్రతిఫలం అందుకున్న తరువాత మాత్రమే గెలుపొందిన కొనుగోలుదారు పేరు మీద అమ్మకం సర్టిఫికేటును అధీకృత అధికారి జారీ చేస్తారు. 9. చట్టం క్రింద వర్తించు విధంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు వంటి కన్వేయన్స్ కొరకు చెల్లించాల్సిన చార్జీలు/ఫీజులు గెలుపొందిన కొనుగోలుదారు భరించవలసి ఉంటుంది. 10. ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు మరియు స్థానిక సంస్థలకు బకాయిలు ఉన్న ఏవేని చట్టబద్ధ బకాయిలు (న్యాయపరంగా ఇంటి పన్ను, విద్యుత్ చార్జీలు మరియు ఇతర బకాయిలు) TDS, GST గెలుపొందిన బిడ్డరే చెల్లించాలి. 11. ఎటువంటి కారణం తెలియజేయకుండా బిడ్లను అంగీకరించు లేదా తిరస్కరించు లేదా అమ్మకాన్ని వాయిదా వేయు లేదా రద్దు చేయు అన్ని అధికారాలు అధీకృత అధికారి కలిగి ఉన్నారు.

ప్రదేశం : కుంభకోణం, తేది : 16.07.2024 అధీకృత అధికారి

నమోదిత కార్యాలయం: 149, T.S.R. (Big) స్ట్రీట్, కుంభకోణం, తంజావూరు జిల్లా, తమిళనాడు-612001, CIN - L65110TN1904PLC001287
టెలిఫోన్ నం.0435-2402322, ఫ్యాక్స్:0435-2431746, వెబ్‌సైట్:www.cityunionbank.com